



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
PEN POWER TELUGU DAILY
ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 272 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 8 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :272 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 8 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటా

- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై 12న రాష్ట్రవ్యాప్త విజయోత్సవ ర్యాలీలు
- అదే రోజు అమరావతిలో ఎన్డీయే నేతలు, అధికారులతో సీఎం సమీక్ష
- తల్లికి వందనం, అన్నదాత పథకాలు ఈ నెలలోనే, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు
- జూన్ 21న విశాఖలో 5 లక్షల మందితో భారీ యోగా కార్యక్రమం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల పనితీరు సంతృప్తికరంగా లేకపోతే వారిని పదవుల నుంచి తొలగించడానికి వెనుకాడబోనని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పార్టీకి, ప్రభుత్వానికి అప్రతిష్ఠ తెచ్చే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన కరాఖండిగా స్పష్టం చేశారు. తొలిసారి గెలిచిన శాసనసభ్యులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అతివిశ్వాసానికి పోతే తీవ్ర నష్టం తప్పదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకుంటున్న శుభసందర్భంగా ఈ నెల 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని, అదే రోజు అమరావతిలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఉంటుందని వెల్లడించారు. ఈ మేరకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ స్థాయిల్లోని పార్టీ నాయకులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంతో పాటు పార్టీలోని ప్రతి ఒక్కరి పనితీరుపైనా తాను నిరంతరాయంగా సర్వేలు చేయిస్తున్నానని, ఎప్పటికప్పుడు సమాచారం సమీకరిస్తున్నానని చంద్రబాబు తేల్చిచెప్పారు. "మీరు వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది నా ఆకాంక్ష. అధికారంలో ఉన్న మనల్ని ప్రజలు నిశితంగా గమనిస్తుంటారు. కాబట్టి, ప్రతి అడుగు ఆచితూచి వేయాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.
ప్రతి ఆరు నెలలకోసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే నివేదికలు తెప్పించుకుంటానని, మెరుగైన పనితీరు కనబరిస్తే అభినందించి, మరిన్ని అవకాశాలు కల్పిస్తానని, లోపాలుంటే మాత్రం కఠిన చర్యలు తప్పవని, ఈ విషయంలో రాజీ పడేది లేదని ఆయన పునరుద్ఘాటించారు. "వ్యవస్థకు నష్టం కలిగించే ఏ ఒక్కరినీ ఉపేక్షించను. మెజారిటీ ప్రజాప్రతినిధులు తమ పనితీరుతో ప్రజలకు చేరువయ్యారు. అయితే, కొందరి వల్ల నష్టం వాటిల్లుతోంది. త్వరలోనే ప్రతి ఎమ్మెల్యేతో వ్యక్తిగతంగా సమావేశమవుతాను," అని సీఎం పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ఈ నెల 12న రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో విజయోత్సవ

వివరాలు 2లో..

## కాగ్ లెక్కలతో రాష్ట్ర ఆర్థిక దుస్థితి బట్టబయలైంది



- ఏప్రిల్ 2025 ఆర్థిక గణాంకాలపై కాగ్ నివేదిక విడుదల
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్న జగన్
- జీఎస్టీ వసూళ్లపై ప్రభుత్వ ప్రకటనలకు, కాగ్ లెక్కలకు భారీ తేడా ఉందని వెల్లడి
- ఐజీఎస్టీ సర్దుబాటు పేరుతో ప్రభుత్వం వాస్తవాలను దాస్తోందని విమర్శ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు సంధించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన ఏప్రిల్ 2025 నెలవారీ కీలక సూచికలు తీవ్ర ఆందోళనకరమైన చిత్రాన్ని ఆవిష్కరిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి, వాస్తవ ఆర్థిక స్థితిగతులకు పొంతన లేదని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని వివరించారు.

**జీఎస్టీ వసూళ్లపై ప్రభుత్వ మాయాజాలం**
మే 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, 2025 ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి నికర జీఎస్టీ వసూళ్లు రూ. 3,354 కోట్లుగా నమోదయ్యాయని, జీఎస్టీ ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇదే అత్యధికమని గొప్పలు చెప్పుకుంది. సాంకేతికంగా చూస్తే, అన్ని సర్దుబాట్ల తర్వాత వచ్చేదే నికర జీఎస్టీ. అయితే, కాగ్ విడుదల

వివరాలు 2లో..

## పాకిస్థాన్, భారత్‌లను ఒకేలా చూస్తామంటే అంగీకరించేది లేదు!

- పాకిస్థాన్‌పై నిప్పులు చెరిగిన భారత విదేశాంగ మంత్రి జైశంకర్
- ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తేల్చిచెప్పిన వైనం
- చెడ్డవాళ్లను, బాధితులను ఒకేలా చూడలేమన్న మంత్రి
- బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో ఢిల్లీలో కీలక భేటీ



పెన్ పవర్ డెస్క్:భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ పొరుగుదేశం పాకిస్థాన్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎన్నటికీ సహించబోదని,

వివరాలు 2లో..

## పార్టీలోకి వచ్చేవారిపై పూర్తిస్థాయి విచారణ తప్పనిసరి

- కొత్తగా పార్టీలో చేరికలపై టీడీపీ రాష్ట్ర చీఫ్ పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు
- టీడీపీలో కొత్త చేరికలపై రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సూచనలు
- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకే ఈ మార్పులని వెల్లడి
- ముందుగా పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాలి
- అన్ని స్థాయిల నాయకులు ఈ సూచనలు పాటించాల్సిందేనని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీలో ఇతర పార్టీల నుంచి గానీ, కొత్తగా గానీ సభ్యులను చేర్చుకునే ప్రక్రియకు సంబంధించి పార్టీ రాష్ట్ర శాఖ కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు 2లో..

## రాజీవ్ స్వగృహ ఆస్తుల అమ్మకానికి ప్రభుత్వం పచ్చజెండా

- రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆస్తుల విక్రయానికి ప్రభుత్వ నిర్ణయం
- ఫ్లాట్లు, టవర్లు, ఖాళీ స్థలాలను దశలవారీగా అమ్మకం
- అభివృద్ధి పనులకు నిధుల సేకరణే ప్రధాన ఉద్దేశం
- ఈ నెల 20 నాటికి విక్రయ నోటిఫికేషన్ జారీకి ఏర్పాట్లు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల నిధుల సమీకరణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు, టవర్లు, ఖాళీ స్థలాలను విక్రయించేందుకు సిద్ధమవుతోంది. ఈ ఆస్తులను దశలవారీగా అమ్మకానికి ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్

వివరాలు 2లో..



## ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరఫరా


- 72 శాతం మంది లబ్ధిదారులకు విజయవంతంగా పంపిణీ చేశామన్న మంత్రి
- రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో గొప్ప మైలురాయిగా పేర్కొన్న నాదెండ్ల
- వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవ
- ఇప్పటివరకు 11,05,439 మందికి ఈ విధంగా పంపిణీ చేసినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరుకులు అందించడం గర్వకారణమని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మరియు వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పౌర సరఫరా విధానంలో భాగంగా జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 29,796 చౌక ధరల దుకాణాల ద్వారా 1,46,21,232 మంది రేషన్ కార్డుదారులకు సరుకుల పంపిణీ ప్రారంభమైంది. ఈ ఏడు రోజుల వ్యవధిలో 1,05,27,767 మంది కార్డుదారులకు

వివరాలు 2లో..



## నేను ఆపకుంటే భారత్, పాక్ మధ్య అణుయుద్ధం జరిగేది



- భారత్-పాక్ మధ్య అణుయుద్ధాన్ని తానే నిలిపివేశానన్న డొనాల్డ్ ట్రంప్
- వాణిజ్యం ఆపేస్తాననే బెదిరింపుతోనే ఇది సాధ్యమైందని వెల్లడి
- ట్రంప్ వాదనలకు ఊహించని విధంగా మద్దతు పలికిన రష్యా
- ట్రంప్ మధ్యవర్తిత్వ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత అధికారులు
- అమెరికా ఉపాధ్యక్షుడి వద్ద భారత్ తన వైఖరిని స్పష్టం చేసినట్లు వెల్లడి
- గతంలోనూ ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేసినట్లు గుర్తు చేసిన విశ్లేషకులు

వివరాలు 2లో..

## ఏపీ సచివాలయంలో ఉద్యోగాలంటూ ఘరానా మోసం

- సెక్రటేరియట్‌లో ఉద్యోగాలంటూ నిరుద్యోగుల నుంచి రూ.53 లక్షల వసూలు
- ఏడుగురు యువకులకు నకిలీ అపాయింట్‌మెంట్ పత్రాలు అందజేత
- విజయనగరంలో నలుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
- ముఠా నుంచి రూ.6 లక్షల నగదు స్వాధీనం, పరారీలో మరికొందరు
- ఫేస్‌బుక్ ద్వారా మోసానికి పాల్పడిన కీలక సూత్రధారి
- హైదరాబాద్ కేంద్రంగా నకిలీ ఐడీ కార్డులు, పత్రాల తయారీ

వివరాలు 2లో..




## టీడీపీ రాష్ట్ర చీఫ్ పల్లా శ్రీనివాసరావుకు పితృవియోగం...



- మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం కన్నుమూత
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు పితృవియోగం
- తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేశ్
- 1989 నుంచి పార్టీకి సింహాచలం సేవలు అందించారని గుర్తుచేసుకున్న లోకేశ్
- విశాఖ-2 ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారని ప్రశంస
- పల్లా కుటుంబ సభ్యులకు లోకేశ్ ప్రగాఢ సానుభూతి

పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి, విశాఖపట్నం మాజీ శాసనస భ్యుడు పల్లా సింహాచలం కన్నుమూశారు. దీనిపై రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సింహాచలం

వివరాలు 2లో..

## డ్వాక్రా మహిళల కోసం 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం'

- ఏపీలో కూటమి సర్కారు మరో కొత్త పథకం
- స్త్రీనిధి నుంచి 4% వడ్డీకి రూ.లక్ష రుణం
- ఏడాదికి రూ.200 కోట్లతో ప్రతిపాదనలు
- పిల్లల చదువులకు భరోసా కల్పించే నిర్ణయం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మరో కొత్త సంక్షేమ పథకం తీసుకురానుంది. డ్వాక్రా మహిళల పిల్లల కోసం 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం' పేరుతో తక్కువ వడ్డీకి విద్యారుణం అందించనుంది. స్త్రీనిధి నుంచి కేవలం 4 శాతం వడ్డీతో రూ.లక్ష రుణం అందించేందుకు

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# క్రీడను వ్యాపారంగా మార్చేసిన ఐపిఎల్

భారతదేశంలో క్రికెట్ కేవలం ఒక ఆట కాదు ు అది ఒక భావోద్వేగం. కానీ ఈ భావోద్వేగాన్ని భారీ లాభాల వ్యాపారంగా మార్చిన పరిణామం ఐపిఎల్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) తొలి సీజన్ నుంచి ఇప్పటిదాకా క్రీడా రంగాన్ని రూపాంతరం చేసింది. ఆటలోని నైపుణ్యాన్ని, సమర్థతను ప్రజల ముందుకు తీసుకురావడంలో ఈ లీగ్ పాత్ర మరుపురాని దానిగా నిలిచింది. కానీ, అదే సమయంలో ఆటని పూర్తిగా వ్యాపార మలుపు తిప్పిన వేదికగా మారిందన్న విమర్శలూ వ్యాపిస్తున్నాయి.

ఐపిఎల్ ఇప్పుడు ఒక ఆటపట్టిక కంటే ఎక్కువ. ఇది బిలియన్ల రూపాయల వ్యాపారం, నిత్యం మారే మార్కెట్ విలువలతో నడిచే మీడియా, బ్రాండింగ్, పౌరుషం, నైతికతల మధ్య సంఘర్షణ వేదిక. ఆటగాళ్లు ఇప్పుడు జాతీయ గర్వానికి ప్రతీకలుగా కాకుండా, వేలం పాటల్లో వేలాది కోట్ల రూపాయల విలువ గల వస్తువుల్లా మారిపోయారు. ఆటలో ప్రతిభతో పాటు ఆటగాడి బ్రాండ్ విలువ, మార్కెటబులిటీ ఆధారంగా ధర నిర్ణయించబడుతుంది. అంతర్జాతీయ ఆటగాళ్లకు గొప్ప అవకాశం అందించినప్పటికీ, దేశీయ స్థాయిలో ఆటగాళ్లను శిక్షణాబద్ధంగా పెంపొందించే దిశలో తక్కువ శ్రద్ధ పడుతోంది. క్రికెట్‌ను అభివృద్ధి పరచే కంటే, టీమ్స్‌కి స్పాన్సర్ల సంఖ్య పెరగడం, ప్రసార హక్కుల వేలం, పబ్లిసిటీ శోరగొట్టే విధానం మీదే దృష్టి. ఆటగాళ్ల జీవితం క్రీడాపరంగానే కాకుండా గ్లామర్ ప్రపంచానికి దగ్గరైంది. అంతేకాదు, మ్యాచ్ ఫిక్సింగ్, బెట్టింగ్, పేస్ షెడ్యూల్ వల్ల ఆటగాళ్ల శారీరక, మానసిక ఆరోగ్యాలపై ప్రభావం చూపిన సంఘటనలు తరచుగా వెలుగులోకి వస్తున్నాయి. అభిమానుల మధ్య విభజనలు, జాతీయ జట్టు కన్నా ఫ్రాంచైజీలపై చూపే ఆసక్తి కూడా గమనార్హం. ఇది జాతీయ క్రీడా గౌరవాన్ని సవాలు చేసే పరిస్థితికి దారి తీసే ప్రమాదం ఉంది. ఇవన్నీ చూసినపుడు, ఐపిఎల్ ద్వారా వచ్చిన మంచి అంశాలను ఉపయోగించుకుంటునే దీని దుష్ప్రభావాలపై సరైన అవగాహన కలిగించాల్సిన అవసరం ఉంది. క్రీడను ప్రోత్సహించడంలో వ్యాపారం ఒక భాగం కావచ్చు. కానీ క్రీడా స్ఫూర్తిని తారుమారు చేయడం అత్యంత ఆందోళనకరం.

అంతిమంగా, ఐపిఎల్ ఒక గొప్ప వేదిక. కానీ ఈ వేదిక మానవ విలువలను, క్రీడా నైతికతను నిలబెట్టేలా ఉండాలి. వ్యాపార వృద్ధికి తోడుగా క్రికెట్‌కు అవసరమైన నిజమైన ప్రేరణ, యువతలో క్రీడా సంస్కృతి పట్ల అభిమానం పెంచే దిశగా మారాలి. అప్పుడే ఈ లీగ్ యొక్క వాస్తవమైన విజయాన్ని మనం అర్థం చేసుకోవచ్చు.

(సి.హెచ్.ప్రతాప్)

## పార్టీలోకి వచ్చేవారిపై పూర్తిస్థాయి విచారణ తప్పనిసరి

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ కొత్త నిబంధనలను రూపొందించినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఇకపై పార్టీలోకి ఎవరిని చేర్చుకోవాలన్నా నిర్దేశిత పద్ధతులను కచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పల్లా శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీలో చేరతామని ఆసక్తి చూపే వ్యక్తుల గురించి ముందుగా పార్టీ కేంద్ర కార్యాలయానికి తప్పనిసరిగా తెలియజేయాలని ఆయన సూచించారు. వారి నేపథ్యం, వివరాలపై సమగ్రంగా విచారణ జరిపిన తర్వాతే వారిని పార్టీలోకి ఆహ్వానించే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు ఉండకూడదని, ప్రతి చేరిక కూడా పార్టీ నియమావళికి అనుగుణంగానే జరగాలని ఆయన నొక్కిచెప్పారు. పార్టీలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులందరూ ఈ సూచనలను గమనించి, తు.చ. తప్పకుండా పాటించాలని పల్లా శ్రీనివాసరావు తన ప్రకటనలో కోరారు. ఈ నూతన మార్గదర్శకాలతో పార్టీలోకి వచ్చేవారి విషయంలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## పాకిస్థాన్, భారత్‌లను ఒకేలా చూస్తామంటే అంగీకరించేది లేదు!

- మొదటి పేజీ తరువాయి

దుష్టులను, బాధితులను ఒకే గాటన కట్టలేమని ఆయన స్పష్టం చేశారు. బ్రిటన్ విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ లామీతో ఢిల్లీలో సమావేశమైన సందర్భంగా జైశంకర్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని బ్రిటన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించినందుకు జైశంకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఉగ్రవాదాన్ని మేం ఏమాత్రం ఉపేక్షించం. ఈ విషయంలో భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తోంది. చెడు చేసేవారిని, ఆ చెడు వల్ల నష్టపోయిన బాధితులను ఒకేలా చూస్తామంటే మేం దాన్ని ఎప్పటికీ అంగీకరించం. ఈ విషయాన్ని మా భాగస్వామ్య దేశాలన్నీ అర్థం చేసుకోవాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. ఈ భేటీలో భారత్-బ్రిటన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యపరమైన అంశాలపై ఫలవంతమైన చర్చలు జరిగాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై నేతలు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# నేను ఆపకుంటే భారత్, పాక్ మధ్య అణుయుద్ధం జరిగేది

భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో తాను జోక్యం చేసుకుని అణు యుద్ధం సంభవించకుండా ఆపగలిగానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యపరమైన ఒత్తిడి తీసుకురావడం ద్వారానే ఇరు దేశాల మధ్య ఘర్షణలు ఆగిపోయాయని ఆయన పేర్కొన్నారు. ఆశ్చర్యకరంగా, ట్రంప్ వాదనలకు రష్యా నుంచి మద్దతు లభించగా, భారత అధికారులు మాత్రం ఈ మధ్యవర్తిత్వ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ఈ విషయంపై తమ ఆందోళనలను నేరుగా తెలియజేశారు.

**ట్రంప్ వ్యాఖ్యలు, రష్యా సమర్థన**

శుక్రవారం ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడుతూ, డొనాల్డ్ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మీకు తెలుసా, నేను ఒక పెద్ద సమస్యను పరిష్కరించాను, దాని గురించి ప్రజలు ఎక్కువగా మాట్లాడరు, నేను కూడా ఎక్కువగా చెప్పను. కానీ భారత్, పాకిస్తాన్ మధ్య అణు సమస్యను, బహుశా అణుయుద్ధాన్ని నివారించాను. నేను పాకిస్తాన్‌తో మాట్లాడాను, భారత్‌తో మాట్లాడాను, వారికి గొప్ప నాయకులు ఉన్నారు, కానీ వారు తీవ్రంగా ఘర్షణ పడుతున్నారు, అది అణుయుద్ధానికి దారితీసేది," అని ట్రంప్ తెలిపారు. ఘర్షణలు కొనసాగితే అమెరికాతో వాణిజ్యం నిలిపివేస్తామని హెచ్చరించిన తర్వాతే ఇరు దేశాలు దాడులు ఆపాయని ఆయన వివరించారు.

**భారత్ తీవ్ర అభ్యంతరం**

అయితే, అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలు దౌత్యపరమైన ప్రతిఘటనకు దారితీశాయి. అమెరికాలో పర్యటిస్తున్న అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ట్రంప్ మధ్యవర్తిత్వ వాదనలను అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వద్ద నేరుగా ప్రస్తావించినట్లు తెలిపారు. "ఉపాధ్యక్షుడు వాన్స్‌తో సమావేశం అద్భుతంగా, చాలా స్పష్టంగా జరిగింది. మధ్యవర్తిత్వం అనే ఈ ప్రశ్నకు మా వైఖరిని స్పష్టంగా తెలియజేశామని నేను భావిస్తున్నాను, ఉపాధ్యక్షుడు వాన్స్ మా వాదనలను పూర్తిగా అర్థం చేసుకున్నారు," అని థరూర్ వివరించారు.

# ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరఫరా

- మొదటి పేజీ తరువాయి

రేషన్ అందజేశామని మంత్రి తెలిపారు. అంటే 72 శాతం మందికి రేషన్ సరుకులు అందజేశామన్నారు. అదేవిధంగా 98,77,670 మంది కార్డుదారులకు పంచదార పంపిణీ చేశామని, ఇది 67.56 శాతమని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇప్పటివరకు 11,05,439 మందికి ఈ విధంగా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రేషన్ తీసుకునే కుటుంబాల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తుందన్నారు. "ఇంటింటికీ సేవ" లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు లబ్ధిదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తమకు అనుకూల సమయాల్లో రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. రేషన్ షాపుల్లో వినియోగదారుల కోసం మరింత సౌకర్యవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని, గతంలో ఉన్న పాత రేషన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టామని గుర్తు చేశారు.

సరఫరా వ్యవస్థలో పొరపాట్లకు తావు లేకుండా, సేవా దృక్పథంతో డీలర్లు పనిచేయాలని సూచించారు. పారదర్శకంగా, బాధ్యతతో, ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# కాగ్ లెక్కలతో రాష్ట్ర ఆర్థిక దుస్థితి బట్టబయలైంది

- మొదటి పేజీ తరువాయి

చేసిన 2025 ఏప్రిల్ గణాంకాలు అసలు నిజాన్ని తేటతెల్లం చేశాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి నెలలోనే, అంటే 2025 ఏప్రిల్ లో, రాష్ట్ర జీఎస్టీ ఆదాయాలు 2024 ఏప్రిల్ తో పోలిస్తే ఏకంగా 24.20% మేర తగ్గుదల చూపించాయి. కాగ్ గణాంకాలు బహిర్గతమైన వెంటనే, ప్రభుత్వం మరోసారి మే నెలలో కూడా జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో ఉన్నాయని పేర్కొంటూ ఒక కుట్రపూరితమైన ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో, 2025 ఏప్రిల్ లో కేంద్ర ప్రభుత్వం ఐజీఎస్టీ నుంచి ముందస్తు కేటాయింపుల సర్దుబాటు కింద రూ. 796 కోట్లు మినహాయించుకుందని, అందుకే జీఎస్టీ ఆదాయాలు తగ్గాయని పేర్కొంది. వాస్తవానికి, ఐజీఎస్టీ ముందస్తు కేటాయింపు అనేది ప్రభుత్వ ఖాతాల్లోని మేజర్ హెడ్ 0006 కింద మైనర్ హెడ్ 110 పరిధిలోకి వస్తుంది. ఇది ఒక సాధారణ ప్రక్రియ. అన్ని సర్దుబాట్లను లెక్కించిన తర్వాతే నికర జీఎస్టీ ఆదాయాలు నిర్ధారిస్తారు. గత సంవత్సరాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగింది. మే 1వ తేదీ ప్రకటనలో 2025 ఏప్రిల్ నికర జీఎస్టీ వసూళ్లు రూ. 3,354 కోట్లు అని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు రూ. 796 కోట్లు సర్దుబాటు అయ్యాయని చెప్పడం, కాగ్ ద్వారా జీఎస్టీ ఆదాయాల గురించిన నిజం బయటపడిన తర్వాత దాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని స్పష్టంగా అర్థమవుతోంది.

**పన్ను, పన్నేతర ఆదాయాల్లోనూ భారీ క్షీణత**

టీడీపీ ప్రభుత్వం చెబుతున్న దానికి పూర్తి విరుద్ధంగా, కాగ్ విడుదల చేసిన గణాంకాలు ఈ ఆర్థిక సంవత్సరం తొలి నెలలోనే ఆర్థిక మందగమనం మరింత స్పష్టంగా కనిపిస్తోందని సూచిస్తున్నాయి. 2024 ఏప్రిల్ తో పోలిస్తే పన్ను ఆదాయాలు 12.21%, పన్నేతర ఆదాయాలు 22.01% మేర తగ్గుదల నమోదు చేశాయి.

రాష్ట్ర సొంత ఆదాయాలను పరిగణనలోకి తీసుకుంటే, గత ఏడాదితో పోలిస్తే తగ్గుదల 12.76%గా ఉంది.

ఈ గణాంకాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత నిరాశాజనకంగా ఉందని స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వం వాస్తవాలను దాచిపెట్టి, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఈ లెక్కలు తేటతెల్లం చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించి, ఆర్థిక క్రమశిక్షణ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది... అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# రాజీవ్ స్వగృహ ఆస్తుల అమ్మకానికి ప్రభుత్వం పచ్చజెండా

- మొదటి పేజీ తరువాయి

ఈ నెల 20వ తేదీ నాటికి విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయంపై గృహనిర్మాణ బోర్డు కమిషనర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మొత్తం 11 ప్రాంతాలలో నిర్మాణం పూర్తయిన, పాక్షికంగా పూర్తయిన అపార్ట్‌మెంట్లు, ఓపెన్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు, హౌసింగ్ బోర్డు పరిధిలోని మరో 4 ప్రాంతాల్లో ఉన్న ఓపెన్ ప్లాట్లు, ఇతర ఖాళీ స్థలాలను కూడా బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఆయన వివరించారు.

ప్రభుత్వం చేపట్టనున్న ఈ విక్రయాల ద్వారా ఎలాంటి వివాదాలు లేని, స్పష్టమైన యాజమాన్య హక్కులు కలిగిన ఆస్తులను కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది మంచి అవకాశమని కమిషనర్ గౌతమ్ అభిప్రాయపడ్డారు.

# పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటా

- మొదటి పేజీ తరువాయి

ర్యాలీలు, సాయంత్రం అమరావతిలో సమీక్ష ఉంటుందన్నారు. "గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అంధకారంలో కూరుకుపోయింది. ఏడాదిలోనే మనం స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి," అని సూచించారు. ఈ నెల 12 లేదా 14లోగా 'తల్లికి వందనం', ఈ నెలలోనే 'అన్నదాత', ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులిచ్చామని, 2027 నాటికి పోలవరం పూర్తిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధి అని, పోలవరం - బనకచర్ల అనుసంధానంతో తెలంగాణకు నష్టం లేదని స్పష్టం చేశారు.

# టీడీపీ రాష్ట్ర చీఫ్ పల్లా శ్రీనివాసరావుకు పితృవియోగం...

- మొదటి పేజీ తరువాయి

గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ సందర్భంగా పల్లా సింహాచలం గారితో తెలుగుదేశం పార్టీకి ఉన్న అనుబంధాన్ని, ఆయన అందించిన సేవలను మంత్రి లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "1989 నుంచి తెలుగుదేశం పార్టీకి పల్లా సింహాచలం గారు అమూల్యమైన సేవలందించారు. పార్టీ సీనియర్ నాయకుడిగా ఆయన పాత్ర ఎంతో కీలకమైనది" అని లోకేశ్ పేర్కొన్నారు. 1994లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో విశాఖపట్నం-2 నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించి, ఆ ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషిచేశారని ఆయన కొనియాడారు. పల్లా సింహాచలం గారు సౌమ్యుడిగా, నిరాడంబరంగా ప్రజలతో మమేకమయ్యేవారని లోకేశ్ తెలిపారు. "శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో ప్రజలకు అన్ని విధాలా అండగా నిలిచారు. వారి సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు" అని మంత్రి వివరించారు. ఆయన మరణం పార్టీకి, విశాఖ ప్రజలకు తీరని లోటని అన్నారు.

"పల్లా సింహాచలం

గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఈ దుఃఖ సమయంలో పల్లా శ్రీనివాసరావు గారికి, వారి కుటుంబ సభ్యులందరికీ నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని నారా లోకేశ్ తన సంతాప సందేశంలో వెల్లడించారు.

# డ్వాక్రా మహిళల కోసం 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం'

- మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఈ పథకం కోసం ఏటా రూ.200 కోట్లు కేటాయించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. డ్వాక్రా సభ్యులకు ప్రస్తుతం స్త్రీనిధి ద్వారా 11% వడ్డీతో రుణాలిస్తున్నారు. అయితే, పిల్లల విద్యాభ్యాసం కోసం ఎక్కువ వడ్డీకి అప్పులు చేసి తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే పేద కుటుంబాలు అప్పులపాలు కాకుండా తక్కువ వడ్డీకే స్త్రీనిధి ద్వారా విద్యారుణం అందించేందుకు సరికొత్త సంక్షేమ పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకం కింద రూ.10 వేల నుంచి గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణం ఇస్తారు. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. కేజీ నుంచి పీజీ వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా త్వరలో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా అధికారులు కసరత్తు పూర్తి చేశారు.

**ఖర్చు వివరాలు చెప్పాల్సిందే..**

పిల్లల విద్యాభ్యాసం కోసం తీసుకువస్తున్న ఈ పథకం దుర్వినియోగం కాకుండా అధికారులు నిబంధనలు కూడా సిద్ధం చేశారు. ఈ రుణం తీసుకున్న మహిళలు తమ పిల్లల చదువు కోసమే ఆ మొత్తాన్ని వినియోగించాలి. తీసుకున్న రుణంతో ఏం కొనుగోలు చేశామనే వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. స్కూలు, కాలేజీ ఫీజు చెల్లింపులు, పుస్తకాలు, యూనిఫాం, సైకిల్ (ఇంటి నుంచి దూరంగా ఉండే పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల కోసం) కొనుగోలుకు అనుమతిస్తారు. విద్యారుణం ఖర్చుకు సంబంధించిన రసీదులను తల్లిదండ్రులు స్త్రీనిధి అధికారులకు అందించాలి. అదేవిధంగా తీసుకున్న రుణాన్ని 24 నెలల నుంచి గరిష్ఠంగా 36 నెలల వాయిదాలలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

# ఏపీ సచివాలయంలో ఉద్యోగాలంటూ ఘరానా మోసం

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి, ఏడుగురు నిరుద్యోగ యువకుల నుంచి ఏకంగా రూ.53 లక్షలు కొల్లగొట్టిన ఓ మోసపూరిత ముఠా గుట్టును విజయనగరం పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.6 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ ఎం. శ్రీనివాసరావు నేడు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

**ఫేస్‌బుక్‌లో ప్రకటనతో మొదలైన మోసం**

విజయనగరం పట్టణంలోని ప్రదీప్ నగర్‌కు చెందిన కె. సాయి వెంకట్ సుజిత్ అనే వ్యక్తి ఈ మోసానికి ప్రధాన సూత్రధారి అని పోలీసులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని, ఆసక్తి కలిగిన వారు తనను సంప్రదించాలంటూ సుజిత్ ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు పెట్టాడు. ఈ ప్రకటన చూసిన విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాలకు చెందిన ఏడుగురు నిరుద్యోగ యువకులు సుజిత్‌ను సంప్రదించారు. విజయవాడలోని సచివాలయంలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు కచ్చితంగా ఇప్పిస్తానని వారిని నమ్మించాడు. ఈ క్రమంలో వారి నుంచి విడతలవారీగా మొత్తం రూ.53 లక్షలు వసూలు చేశాడు. అనంతరం, వారికి నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు సృష్టించి అందజేశాడు.

బాధితులను నమ్మించేందుకు, ఈ ముఠా సభ్యులు ఏడుగురు యువకులను విజయవాడకు తీసుకువెళ్లి, అక్కడ నెల రోజుల పాటు ఉంచారు. త్వరలోనే ఉద్యోగంలో చేరే సమాచారం వస్తుందని చెప్పి వారిని వెనక్కి పంపించేశారు. అయితే, ఎంతకాలం ఎదురుచూసినా ఎలాంటి సమాచారం రాకపోవడంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులలో ఒకరైన ఎస్.కోటకు చెందిన ఎస్. వినోద్, విజయనగరం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన సీఐ ఎస్. శ్రీనివాస్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేశారు.

**పక్కా సమాచారంతో నిందితుల అరెస్ట్**

పోలీసుల విచారణలో ఈ ముఠాలో మొత్తం తొమ్మిది మంది సభ్యులు ఉన్నట్లు తేలింది. వీరిలో ఐదుగురు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు కాగా, నలుగురు హైదరాబాద్ వాసులుగా గుర్తించారు. తమపై కేసు నమోదైందని తెలియగానే నిందితులు పరారయ్యారు. అయితే, ముఠాలో కీలక నిందితుడైన సాయి వెంకట్ సుజిత్‌కు అనారోగ్యంగా ఉందని, అతడిని చూసేందుకు మిగిలిన నిందితుల్లో కొందరు సీహెచ్ మహేష్, రూబిన్ కుమార్, జాన్, యాకూబ్ విజయనగరం వస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు, విజయనగరం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో మాటువేసి, చాకచక్యంగా వ్యవహరించి ఆ నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించినట్లు డీఎస్పీ తెలిపారు. నకిలీ ఐడీ కార్డులు, అపాయింట్‌మెంట్ ఆర్డర్లను హైదరాబాద్‌లో తయారు చేసినట్లు వారు వెల్లడించారు.

ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్న ప్రధాన నిందితుడు సుజిత్ కోలుకున్న వెంటనే అరెస్టు చేస్తామని డీఎస్పీ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితులను కూడా త్వరలోనే పట్టుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రసన్నకుమార్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. నిరుద్యోగులు ఇలాంటి మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఉద్యోగాల పేరిట డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

# మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించవలసిందే




## యుటిఎఫ్ నాయకుల డిమాండ్

గంగవరం, పెన్ పవర్, జూన్7:
రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదికకు ఇచ్చిన హామీ మేరకు ఎస్ జి టి ల బదిలీలు మాన్యువల్ పద్ధతిలోనే సాగించాలని యుటిఎఫ్ మండల కమిటీ డిమాండ్ చేసింది. శనివారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద యుటిఎఫ్ మండల కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో యుటిఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇచ్చిన హామీకి భిన్నంగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడానికి సిద్ధమవుతున్నారని దీన్ని యుటిఎఫ్ మండల్ శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అధికారులు తీరు మారకుంటే ఈ నెల 8వ తేదీన జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు .ఈ ముట్టడి కార్యక్రమానికి మండలంలోని ఉపాధ్యాయులు అందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కుసుమకుమారి, జానకమ్మ ,నాగేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

## శృంగార వల్లభ స్వామి
# ఆలయంలో భక్తుల రద్దీ

పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 7:
పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు ఇరవై వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,23,360, అన్నదాన విరాళాల ద్వారా రూ. 75,997, కేశఖండన ద్వారా రూ. 8,720 తులాభారం ద్వారా రూ. 600, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 29,910, స్వామివారి కానుక ద్వారా రూ.500, మొత్తం రూ. 3,39,087 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, అలాగే వేసవి దృష్ట్యా మజ్జిగ పంపిణీ చేశామని, సుమారు నాలుగు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి



కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 7:
సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్,వై. ఆర్.కె. శ్రీనివాస్ అన్నారు. జిల్లా ఎస్పీ, జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ దారణ, సైబర్ నేరాలు, ప్రాపర్టీ నేరాలు, శక్తి యాప్, సీసీ కెమెరాల గురించి, వివిధ రకాల జూద క్రీడలు,బెట్టింగుల నివారణ గురించి,ఇంటి దొంగతనాలు, స్నాచింగ్లు,బైక్ దొంగతనాలు గురించి గ్రామస్తుల్లో అవగాహన కల్పించడం ద్వారా ప్రజలు మోసపోకుండా నేరాల బారిన పడకుండా చూడాలని ఆదేశాలు దారి చేశారు. దీంతో శనివారం కిర్లంపూడి మండలం సోమవారం గ్రామంలో గ్రామస్తులకు,యువతకు సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్ వద్దు బ్రో, హెల్మెట్ ధరించడం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎస్సై జి సతీష్ పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాడపల్లి యాత్రికులకు
# మెరుగైన సదుపాయాలు

### ఆలయ అభివృద్ధితో పాటు భక్తుల దర్శనం కూడా మెలుగుపరిచావు
### ఆలయ ఉప కమిషనర్ ఎన్.ఎస్ చక్రధర్‌రావు

ఆత్రేయపురం, పెన్ పవర్ జూన్ 7
కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేసినట్లు ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరరావు అన్నారు.శనివారం సాయంత్రం ఆలయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల తొ యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రోహిణి కాతి లో మండుతున్న ఎండవేడికి భక్తులు ఇబ్బందులు పడకుండా ఆలయం మాడవీధులలోపెండల్స్ ఏర్పాటుతోపాటు కూలర్లు ఏర్పాటు చేసినట్లు, తెలిపారు. క్యూలైన్లో ఉండే చిన్న పిల్లలకు పాలు, తొ పాటు బిస్కెట్లు కూడా అందించడంతోపాటు భక్తులకు మజ్జిగ, చల్లటి తాగునీరును పంపిణీ చేస్తున్నమన్నారు. భక్తులు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తున్నట్లు చెప్పారు.క్యూలైన్లో భక్తులు ఇబ్బందులు పడకుండా స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 60 లక్షల రూపాయలతో శ్రీరామ నగర్ సమీపంలోని నూతన పార్కింగ్ ప్రహరీ నిర్మించి పార్కింగ్‌ను తీర్చిదిద్దామన్నారు. శ్రీనివాస ప్రాంగణంలో యాత్రికులు విశ్రాంతి తీసుకునేందుకు 50 రూ, రూములు నిర్మించేందుకు త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు. 1 కోటి 30 లక్షల రూపాయలతో డార్మెంటరీలు నిర్మించేందుకు ప్రతిపాదన రూపొందించి ఉన్నత అధికారులకు నివేదించమన్నారు..సి ఎస్ ఆర్ నిధులతో సోలార్ లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
భక్తులకు ఉచిత రవాణా మేరకు త్వరలోనే బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.వకుళ మాత అన్నదాన భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి యాత్రికులు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ప్రతి శనివారం 30 వేలు పైబడి భక్తులుఅన్నదానాన్ని స్వీకరిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రసాద్ పథకం నిధులు మంజూ చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని ఆ నిధులు మంజూరు అయితే పూర్తిస్థాయిలో భక్తులకు సౌకర్యాలు అందుతాయి. రోజురోజుకి యాత్రికుల రద్దీ పెరుగుతున్న దృశ్య










# ఉపాధి పనుల్లో విషాదం

### నాగుపాము కాటుతో కూలీ మృతి
### మరొకరు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇంకా మరిచిపోకముందే మరో విషాదం

కాజులూరు, పెన్ పవర్,జూన్ 7:
ఉపాధి హామీ పథకం కూలీకి పనిచేస్తుండగా విషపూరిత నాగుపాము కాటేయడంతో మృతి చెందాడు. దాంతో ఆ కుటుంబంలో ఘోర విషాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం, కాజులూరు మండల పరిధిలోని పెదలంక గ్రామంలోని బ్రహ్మపురి తూము - మసకపల్లి తూము వరకు చేపట్టిన కాలువ పనుల సమయంలో పెదలంక గ్రామానికి చెందిన పాలిక నాగేశ్వర రావు(75) అనే వ్యక్తిని పాము కాటు వేసింది.వెంటనే అక్కడున్న సహచర కూలీలు అప్రమత్తమై ఆయనను యానం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.అయితే, ఆయనకు అక్కడ చికిత్స కొనసాగుతున్నప్పటికీ, విషం తీవ్రంగా వ్యాపించడంతో పాలిక నాగేశ్వరరావు ప్రాణాలు కోల్పోయారు.ఈ విషయాన్ని కాజులూరు మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ బి.వెంకటలక్ష్మి తెలిపారు.ఈ విషాద ఘటనపై ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి బి.వెంకటలక్ష్మి స్పందిస్తూ, "ఇది ఆవేదనకలిగించే విషయం. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు శాఖ తరపున చర్యలు తీసుకుంటాం అని ఆమె తెలిపారు. ఇటీవల అదే మండలంలోని ఉప్పుమిల్లి గ్రామంలో ఉపాధి పనులు చేస్తుండగా వినకోటి వెంకట్రావు (72) అనే వృద్ధ కూలీ గుండెపోటుతో మృతి చెందిన ఘటన ఇంకా సజీవంగానే ఉందన్న మాట.ఇప్పుడు మరో ప్రాణం పోవడం స్థానికుల గుండెను తడిపేస్తోంది.ఉపాధి హామీ పథకం పనులలో జీవనోపాధి కోసం కష్టపడుతున్న పేద కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి దురదృష్టకరం.పనులు జరుగుతున్న చోట కనీస భద్రతా పరికరాలు లేకపోవడం గమనార్హం. ప్రాథమిక వైద్య సహాయ కేంద్రాలు ఉన్నా ఉపాధి కూలీలు వాటి జోలికి పోవడం లేదు.స్థానికులు, కూలీల సంఘాలు ప్రభుత్వం సంబంధిత అధికారులను,ఉపాధి హామీ కూలీలకు భద్రత, ప్రాథమిక వైద్యం వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకుని,మరిన్ని ప్రాణ నష్టాలను నివారించాలని వేడుకొంటున్నారు. పెద్ద ఆసుపత్రిలో అయితే వైద్యులు అందు బాటులోఉంటారు, మందుల కొరత ఉండదనేది కూలీల భావన.దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్తే ప్రాణాలు దక్కే అవకాశం ఉంటుందని స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్యనిపుణులు సూచిస్తున్నారు. గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్నేక్ బైట్ వ్యాక్సిన్,(డాగ్ బైట్ )రాబిస్ వ్యాక్సిన్ లు అందుబాటులో ఉన్నాయని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ ఎన్ సౌజన్య తెలిపారు.ప్రజలు ఎవరు అపోహలకు పోవద్దని,దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సౌజన్య తెలిపారు.






# పోలీసుల తనిఖీలు

### 100 కేజీల గంజాయితో పాటు
### ఇద్దరు నిందితుల అరెస్ట్






చింతూరు, పెన్ పవర్, జూన్ 7:
గంజాయి తనిఖీల్లో భాగంగా మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు తనిఖీలు చేపట్టిన నేపథ్యంలో స్విఫ్ట్ డిజైర్ కారులో ఇద్దరు వ్యక్తులతో పాటు 100 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపీఎస్ ఆదేశాలతో చింతూరు సబ్ డివిజన్ మోతుగూడెం పరిధిలో వాహన తనిఖీలు నిర్వహించారు. పట్టుబడిన ఇద్దరూ చింతూరు మండలానికి చెందిన తూలుగొండ గ్రామం కరణం రామాంజనేయులు, ఆరేళ్ల బుజ్జిని వారు ప్రయాణం చేస్తున్న మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు తో పాటుగా 100 కేజీల గంజాయిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చింతూరు ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు గంజాయి అక్రమ రవాణాకు ఒక గ్యాంగుల పనిచేస్తున్నారని నిందితుల నేర చరిత కోవాసి తాతారావు డొంకరాయి పోలీస్ స్టేషన్ మరియు చింతూరు పోలీస్ స్టేషన్లలో రెండు ఎండీపీఎస్ కేసులో నిందితులుగా ఉన్నారని కరణం రామాంజనేయులు చింతూరు పోలీస్ స్టేషన్ లో ఒక ఎన్ డి పి ఎస్ కేసులో నిందితులుగా ఉన్నారని వీరు తెలంగాణ రాష్ట్రానికి చెందిన షేక్ సుభాని కు రవాణా చేస్తున్నారని ఇతను కూడా చింతూరు పోలీస్ స్టేషన్ లో ఒక ఎన్ డి పి ఎస్ కేసులో నిందితుడిగా ఉన్నారని తెలిపారు సబ్ డివిజన్లో గంజాయి అక్రమ రవాణాలను అడ్డుకునేందుకు కఠినమైన వాహన తనిఖీలు నిరంతరంగా కొనసాగిస్తున్నామని తెలియజేశారు.

## అమలాపురం రైతు బజార్‌లో
# దళారులు..
### పట్టించుకోని అధికారులు..



**అమలాపురం, పెన్ పవర్,జూన్ 7:**
ఒకవైపు కష్టపడి పండించిన రైతులను మరోవైపు వినియోగదారులను పీల్చేస్తున్న దళారులను అరికట్టేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులే నేరుగా కూరగాయలు అమ్ముకునేందుకు ఏర్పాటుచేసిన రైతు బజార్ లో దళారులు రాజ్యమేలుతున్నారు. ప్రతీరోజు అధికారులు లాటరీ పద్ధతి ద్వారా షాపులను ఎంపిక చేస్తారు. ఎవరికి ఏ నంబరు వస్తే ఆ నెంబర్ షాపులో కూరగాయలు అమ్ముకోవాలి. కానీ అధికారుల అండతో కొందరు దళారులు లాటరీ పద్ధతిని పాటించడం లేదు. తమ సొంత షాపులు అన్నట్లుగా ఒకే షాపులో నిత్యం కూరగాయలు విక్రయిస్తూ అసలైన రైతుల వ్యాపారానికి అడ్డు తగులుతున్నారు. ఈ విషయాలన్నీ ఎస్టేట్ అధికారులకు తెలిసినప్పటికీ చోద్యం చూస్తున్నారు. రైతులకు అండగా నిలబడవలసిన అధికారులు దళారులకు వత్తాసు పలకడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు రైతు బజార్ లో దళారులు ఉండడం వల్ల బయట షాపుల్లో సాయంత్రం మిగిలిన కూరగాయలను రైతు బజార్ కు తరలిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు. మరల ఫ్రెస్ కూరగాయలను తెచ్చుకుంటున్నారు. ఇప్పటికే ప్రజలు రైతు బజారును ఎంతగానో ఆదరిస్తున్నారు. అటువంటి రైతు బజార్ ను కాపాడవలసిన బాధ్యత అధికారులపైనే ఉంది.

# శీల గ్రామంలో వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యాక్రమం
### రైతులకు శాస్త్రీయ అవగాహన
### ఆధునిక వ్యవసాయ పద్ధతులపై చర్చ

**కాజులూరు , పెన్ పవర్ జూన్ 7:**
కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం శనివారం శీల గ్రామ రైతు సేవ కేంద్రంలో గ్రామ సర్పంచ్ కోమలి వెంకట రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ బడింది.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా డా. ఎల్.కే. ప్రసాద్







(ఐసీఏఆర్ – ఎన్ ఐ ఆర్ సీ ఏం ) హాజరై, వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ప్రధాన లక్ష్యాలను రైతులకు వివరించారు. వైద్యుతికీకరణ,ఆధునిక యాంత్రిక పద్ధతులు,సాంకేతికత వినియోగం ద్వారా తక్కువ పెట్టుబడిలో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు ప్రణాళికాబద్ధంగా సాగు పద్ధతులు అనుసరించాలని ఆయన సూచించారు. శాస్త్రవేత్తలు నేరుగా గ్రామ స్థాయిలో రైతులను కలసి సూచనలు ఇవ్వడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ రైతులకు మట్టి పరీక్షల అవశ్యకత, సాగునీరు విడుదలైన వెంటనే రైతులు సన్నద్ధం కావాలన్నారు.పలు పంటల పై అవగాహన కల్పించారు.అలాగే ఉద్యానవన శాఖ అధికారి ఎన్. సుజాత మాట్లాడుతూ బోర్ల కింద సాగు చేసే రైతులు పామ్ ఆయిల్ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల నుంచి డా. బి. నాగేశ్వరరెడ్డి, డా. రవీంద్ర, అలాగే కోరమండల్ డ్రోన్ ప్రతినిధి పి. సత్యనారాయణ, ఆయిల్ ఫామ్ అసిస్టెంట్ మేనేజర్ వై. శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ వి. రాజు మోహన్ తదితరులు హాజరైయ్యారు .గ్రామ సర్పంచ్ కోమలి వెంకట రమణ, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.రామకృష్ణ, ఓ.దుర్గాప్రసాద్, ఎం.చంద్రశేఖర్, పెద్ద సంఖ్యలో రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని వినూత్న పద్ధతులపై అవగాహన పొందారు.

# చూపునిచ్చేందుకు నేత్రదానం



**టీ.నర్సాపురం, పెన్ పవర్, జూన్ 7 :**
బొర్రంపాలెం గ్రామానికి చెందిన వీరమల్ల సూర్య రావుశుక్రవారం సాయంత్రం మృతి చెందారు. మరొకరికి చూపునిచ్చేందుకు సూర్యరావు నేత్రాలను దానం ఇచ్చేందుకు భార్యవీరమ్మ, కుమారులు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు ఒప్పుకున్నారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వారు సూర్యారావు నేత్రాలను సేకరించారు. మృతి చెందిన ప్రతి ఒక్కరు నేత్రాలను దానం చేయటానికి ముందుకు రావాలని కోరారు. ఒకరు నేత్రదానం చేయడం ద్వారా 16 సంవత్సరాల లోపు నలుగురు అందులకు చూపును ఇచ్చే అవకాశం ఉంటుందని ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యాలయం టెక్నీషియన్స్ సుధారాణి, హరికృష్ణ తెలిపారు.



# రెండు కుటుంబాలకు పదహారు వేలు అందజేత
### - తెలుగుదేశం పార్టీ మండల కమిటీ నాయకులు

**వి.ఆర్.పురం పెన్.పవర్. జూన్.7**
మండలంలోని రాజుపేట గ్రామ పంచాయితీ పరిధిలోని సీతంపేట గ్రామంలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ముత్యాల సుందర్ రాములు ముత్యాల రమేష్,బాబు అనే ఇద్దరి గృహాలు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్,తో పూర్తిగా అగ్నికు ఆహుతి అనే కథనాలు పేపరులో రావడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల కమిటీ నాయకులు శనివారం రెండు కుటుంబాల అగ్ని భాదితులను పరామర్శించి,ఓదార్చి రెండు కుటుంబాలకు పదహారు వేలరూపాయలు దుస్తులు(బట్టలు) అందజేశారు.అగ్ని భాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించాలని,టిడిపి మండల కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ముత్యాల రమేష్,బాబు ముత్యాల సుందర్,రాములు రెండు కుటుంబాల అగ్ని భాధితులు టిడిపి మండల కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్,జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామరావు,ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు,మాజీ మండల అధ్యక్షులు జంగాల మల్లికార్జునరావు,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్,అరకు పార్లమెంటు రైతు విభాగ కార్యదర్శి కోట్ల బాలయ్య,అరకు పార్లమెంట్ ఎస్ టి సెల్ కార్యదర్శి పాయం రామరావు,నియోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు(హాస్పటల్ చైర్మన్) బీరక సూర్య ప్రకాష్ రావు, శ్రీరామగిరి దేవస్థాన చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, మైనార్టీ సెల్ కార్యదర్శి పులి సాహెబ్,మామిడి రాజు, బొర్రా నరసింహారావు,వడ్డాణపు సత్యనారాయణ, ముత్యాలరావు,కోట్ల వాసుదేవరావు,జలబాబు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా “సార్వా విత్తన దినోత్సవం”

**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-05:**
మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో “సార్వా విత్తన దినోత్సవం” ఇన్ చార్జ్ సహా పరిశోధనా సంచాలకులు డా.బిసహదేవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించినట్లు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహా పరిశోధనా సంచాలకులు డా. టి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సహదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతూ తమ విత్తనాన్ని తామే పండించుకోవడం వల్ల ప్రభుత్వ సంస్థలపై ఒత్తిడి తగ్గడమే కాక, నాణ్యమైన విత్తనాన్ని రైతులే స్వయంగా పండించికునే అవకాశం ఉంటుందని తెలిపారు. మారుటేరు పరిశోధనా స్థానం నుండి విడుదలచేయబడిన ఎం.టి.యు 1318 రకం రైతుల మన్ననలు పొంది రాష్ట్రంలో అధిక విస్తీర్ణంలో సాగుచేయబడుతుందని తెలిపారు. రైతులు స్వర్ణ రకానికి ప్రత్యామ్నాయం గా ఎం.టి.యు 1318 ని సాగుచేస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ రకం సాగుచేసే రైతులు ఎకరాకు సిఫారసు చేసిన 36 కిలోల నత్రజనికి బదులుగా 24 కిలోల నత్రజని మాత్రమే మూడు దఫాలుగా కాకుండా కేవలం రెండు దఫాలుగా నాటే సమయంలోనూ, చిరుపొట్ట దశలోనూ వేసుకోవాలని తెలిపారు. ప్రధాన శాస్త్రవేత్త (వరి) డా.ఎం.గిరిజా రాణి మాట్లాడుతూచౌడు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఎం.సి.ఎం 103 రకం మంచి దిగుబడులు ఇస్తున్నదని తెలిపారు.
మిక్కిలి సన్న గింజ రకాలైన బిపిటి 2846, బిపిటి 2782 రకాలను మామూలు భూముల్లో సాగుచేయవచ్చని తెలిపారు. ముంపు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఎంటియు 1232, ఎంటియు 1140, ఎంటియు 1172, ఎంటియు 1223, పి.ఎల్.ఎ 1100 సాగుచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.ఎస్.దయాకర్, డా.సిహెచ్. శ్రీనివాస్, డా.వి.భువనేశ్వరి, డా.ఎన్.శ్రీనివాస రావు, డా. ఎ.ఆనంద్ కుమార్, డా.ఎన్.వెరోనికా మరియు డా.వి.రోజా పాల్గొన్నారు.

# అన్నపూర్ణ డే కేర్ హెూం ప్రారంభం



**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 7**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో అనూస్ స్వచ్ఛంద సంస్థ నూతనంగా అన్నపూర్ణ డే కేర్ హెూం ఫర్ ఏజ్డ్ ను శనివారం ప్రారంభించారు. దీని ద్వారా వృద్ధులకు వైద్య సేవలు భోజన సదుపాయం ఆటలు పాటలు వంటి ఉచిత సేవలను అందించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లండన్



ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ సీత లు తెలియజేశారు. ఈ సందర్భంగా సుమారు 30 మంది వృద్ధులకు ఉచిత అధునాతన వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం వృద్ధులకు ఆటపాటలు పోటీని నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేశారు. అనంతరం వృద్ధులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బర్లంక ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ తేజశ్రీ శ్యామ్ జాదూగర్ అన్నపూర్ణ రుషిత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విజయానికి కలిసికట్టుగా కష్టపడి పని చేద్దాం
### వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడగిరి బాబు

**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 7:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి మనమందరం కలసికట్టుగా కష్టపడి చేద్దామని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడి లో మాజీమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసంలో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును రౌతులపూడి మండలం శృంగవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలుకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. ఈ కార్యకమంలో సర్పంచ్ పులుగు ఏసుబాబు, గాడి శ్రీను, జట్ల సత్యనారాయణ, మానెం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




# కోనసీమ పర్యటకేంద్రం
### సందేశాత్మక చిత్రాలను రూపొందించాలి
### - డీఎస్ వో అడపా ఉదయ్ భాస్కర్

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 07**
కోనసీమ లో పకృతి అందాలు ఎన్నో ఉన్నాయని ఈ ప్రాంతాలలో సందేశాత్మక చిత్రాలను రూపొందించి ప్రేక్షకుల కు అందించాలని జిల్లా పౌర సరపరా అధికారి అడపా ఉదయ్ భాస్కర్ అన్నారు. గంగలకుర్రు అరిగెల కోనసీమ బృందావన్ రిసార్ట్స్ లో వాణరాశి చిత్రయూనిట్ కు సత్కారం కార్యక్రమం కోకోఫెడ్ చైర్మన్, కళాపరిషత్ అధ్యక్షులు అరిగెల బలరామమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డీఎస్ వో ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ మంచి చిత్రాలకు ప్రేక్షకులు ఆదరణ ఎప్పుడూ ఉంటుందని వారణాశి చిత్రం రూపొందించిన కోనసీమకు చెందినవారుకావటం చిత్రం ఆదరణ పొందడం చాలా సంతోషమన్నారు. మరిన్ని సందేశాత్మక చిత్రాలను రూపొందించాలన్నారు. అనంతరం వారణాశి చిత్ర దర్శక నిర్మాత అడబాల రాహుల్ రాయ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఏడిద శ్రీ ను, శిరిగినీడి వెంకటేశ్వరరావు, గంగలకుర్రు సర్పంచ్ కాంఢ్రేగుల శ్రీనివాసరావు, దొమ్మేటి శ్యాం, పులిదిండి వీర వెంకట సత్యనారాయణ, అడపా బాబ్జీ తదతరులు పాల్గొన్నారు.

# అఖండ హరినామ సంకీర్తనకు వెళ్లిన భక్తులు..



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 07**
అంబాజీపేట కొర్లపాటివారి పాలెంనకు చెందిన శ్రీ శ్రీనివాస భజన భక్త బృందం తిరుమలకు బయలుదేరింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆహ్వానం మేరకు ఈ నెల 9న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ సన్నిధిలో చేపట్టే అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొనేందుకు శనివారం వెళ్లారు. భజన గురువులు వాసంశెట్టి శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో 16 మంది మహిళా భజన బృందం కొర్లపాటి వారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భుసమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని వెళ్లారు.

# పేకాట శిబిరంపై దాడి ఏడుగురు అరెస్ట్

**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 7**
మండల కేంద్రం ఆత్రేయపురం రావి చెట్టు సమీపంలోని ఒక భవనంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వనీయ సమాచారం తో శనివారం ఆలమూరు ఎస్సై తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి నిర్వహించగా,ఈ దాడులలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 4 వేల రూపాయలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి వారిని వ్యక్తిగత పూసికత్తుపై విడిచిపెట్టారు.



### ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శిగా

# భూపతి రాజు ఎన్నిక

**పెనుమంట్ర,పెన్ పవర్,జూన్-04**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మూడోసారి అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కే ఆర్ సూర్యనారాయణకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ కు అసోసియేట్ అధ్యక్షులు బి. సుగుణమ్మ కు భూపతి రాజు రవీందర్ రాజు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం పెనుమంట్రలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం గురించి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గురువారం విజయవాడలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఉద్యోగుల సమస్యలపై చర్చించి ప్రభుత్వం నుండి సానుకూలంగా సాధించుకోవడానికి దశ, దిశా,నిర్దేశం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన మండలి సభ్యులు రాజశేఖర్ హాజరయ్యారని తెలిపారు.

## విష్ణు కుమార్ రెడ్డికి గ్లోబల్ పీస్ ఇంటర్నేషనల్ అవార్డు

**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-07:**



మండలంలోని వనంపల్లి గ్రామానికి చెందిన సత్తి విష్ణు కుమార్ రెడ్డి కి ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ 9 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా గ్లోబల్ పీస్ ఇంటర్నేషనల్ అవార్డును ఇంటర్నే షనల్ మనం ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ కె చక్రవర్తి సోషల్ మీడియా ద్వారా పంపించారు. విష్ణు కుమార్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఆయన తనయ హర్షితా రెడ్డికి ఈ అవార్డుల ను (మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి మదర్ థెరీస్సా హెల్పింగ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డా. సాక రాజు ఎంపిక చేసి ఈ అవార్డులను అందించారు.

## అగ్ని ప్రమద బాదితులకు సాయం

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 07**

మండలపరిధి వాకల గరువు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదానికి సర్వం కోల్పోయిన దాకే వెంకట్రావు , ముత్తాబత్తుల పండు రెండు కుటుంబాలకు చెందిన ఇల్లు అగ్నిప్రమాదం లో సర్వంకోల్పయి నిరాశ్రులయ్యారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ




జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు మరియు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ ( ఢిల్లీ నారాయణ) ఆధ్వర్యంలో వంట సామాగ్రి, టార్ పాలిన్, బ్లాకెట్ ను రెండు కుటుంబాల వారికి అందచేసారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు ఒరిగిటి బాలరాజు, ఫీల్డ్ కోఆర్డినేటర్ వై. రత్న ప్రసాద్, గ్రామ పెద్దలు రొక్కల శివ, శ్రీరామమూర్తి, దుర్గారావు, స్టీవెన్ బాలకృష్ణ గారు పాల్గొన్నారు.

## పుట్టినరోజును పురస్కరించుకుని దేవాలయ నిర్మాణానికి ఆర్దిక సాయం

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 07,**

సేవా కార్యక్రమంలో భాగంగా తన పుట్టినరోజును పురస్కరించుకుని సహకారం అందించాలనే దాతృత్వం మని పలువురు నాయకులు కొనియాడారు. పి గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కో-కన్వీనర్ మాజీ ఎంపీపీ దాసరి వీర వెంకట



సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా కూటమి నాయకులు డివి శుభాకాంక్షలు తెలిపారు. అంబాజీపేట మండలం తొండవరం గ్రామంలో రామాలయం నిర్మాణమునకు రూ 50,001లు, అలాగే కిడ్నీ డయాలసిస్ పేషెంట్ తెలుగుదేశం సీనియర్ కార్యకర్త గుడాల మధుబాబు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 10, 000 లు, అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి అన్నదాన కార్యక్రమం రూ. 5116/- లు, అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి అన్నదాన కార్యక్రమమునకు రూ 5116/- లు డి వి అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పబ్బనీడి రాంబాబు, మైపాల తాతాజీ, గూడాల ఫణి, రవణం రాము, కాసా నాగమల్లేశ్వరరావు, కొప్పినీడి ఈశ్వరరావు అధిక సంఖ్యలో కూటమి నాయకులు డివి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## అంధకారం నుండి బయటపడ్డ ఆరుగొలను

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 7:**

తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామం అంధకారం నుండి బయటపడింది. గత రెండు రోజులుగా గ్రామంలో చీకటి తెరలు అలుముకున్నాయి. పగలు రాత్రి అనేది తేడా లేకుండా ప్రతి 10 నిమిషాలకు విద్యుత్తు ట్రిప్ అయ్యి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అంతేకాకుండా పగలు సమయం అయితే చెట్ల కింద రోడ్లమీద కరెంట్ లేకపోయే సమయానికి చేరేవారు. అయితే రాత్రి సమయానికి వచ్చేసరికి కరెంట్ లేక నానా ఇబ్బందులు పడ్డారు. ఒకపక్క కరెంటు లేక ఇబ్బంది పడే ప్రజలకు మరోపక్క దోమలు దాడికి విలవిలాడారు. రాత్రి పగలు కరెంట్ లేని సమయం ఆ గ్రామస్తులకు నరకాన్ని చూపించింది. ఎప్పుడు తెల్లారుతుందో అని ఎదురు చూశారు. ఇప్పుడు కరెంట్ వస్తుందో అని పడిగాపులు పడ్డారు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ లైన్మెన్ నానా ఇబ్బందులు పడి ట్రిప్ అయిన ట్రాన్స్ఫర్ వద్ద మరమతులు చేసి కరెంటు ఇవ్వడం, మరికొద్ది సేపటికే కరెంటు పోవడం వంటివి జరిగాయి. గ్రామంలో రెండు రోజులుగా విద్యుత్ ఇబ్బంది జరుగుతున్న ఏఈ స్థాయి అధికారులు కనీసం స్పందించకపోవడం గ్రామస్తుల ఆగ్రహానికి గురికావాల్సి వచ్చింది. రాత్రికి రాత్రి లైన్మెన్ కొత్త ట్రాన్స్ఫార్మర్ తెచ్చిన అది గత రాత్రి తాత్కాలికంగా ఉపయోగపడింది కానీ ప్రజల అవసరం తీర్చలేక పోయింది. దీంతో స్థానిక కూటమి నాయకులు దుబాయ్ లో ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు విద్యుత్ శాఖ అధికారులు వేగిరమే స్పందించి మరో కొత్త ట్రాన్స్ఫార్మర్ తీసుకువచ్చి శనివారం రాత్రి దాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో నెలకొన్న అంధకారాన్ని తొలగించి గ్రామస్థులకు వెలుగును ప్రసాదించారు. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యే కు, కూటమి నాయకులకు, విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కనకసుందర్ నగర్ లో నీటి మోటార్ దొంగల హాల్ చల్

**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, జూన్ 7:**

మండల కేంద్రమైన పెంటపాడు లోని కనక సుందర్ నగర్ లో దొంగలు హల్చల్ చేస్తున్నారు. బయట ఉన్న మోటార్లను దొంగలిస్తున్నారు. ఈ నగర్ లో వరుస చోరీలు జరుగుతు న్నాయి. రోజూ ఏదో ఒక ఇంటిలో విద్యుత్ మోటార్లను దొంగిలిస్తున్నా రు. వీటిని పోగొట్టుకున్న వారు లబోదిబోమంటున్నా రు. నీటి మోటార్ ఇంజన్లే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని వాటిని తస్కరిస్తున్నారు. ఖాళీగా ఉన్న ఇళ్లలో ఈ చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. సామాగ్రి పోయినవారు లబోదిబో మంటున్నారే తప్ప పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు. కొంతమంది యుకులు ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. వీరిని అదుపులో పెట్టాల్సిన తల్లిదండ్రులు పట్టించుకునే దాఖలాలు లేవు. పెట్టాలని స్థితిలో తల్లిదండ్రులు ఉంటున్నారు. చిల్లర దొంగతనాలకు పాల్పడుతూ జల్సాలు చేస్తున్నారు. ఈ కాలనీవాసుల స్థితిగతులపై పోలీసు అధికారులు దృష్టిపెట్టి చిల్లర దొంగతనాలకు పాడుతున్న యువతకు కౌన్సిలింగ్ ఇప్పించి, వారి తల్లిదండ్రులను పిలిచి హెచ్చరికలు జారీ చేయాల్సిందిగా కాలనీవాసులు కోరుతున్నారు.

### శ్రీ అష్టలక్ష్మి సమేత లక్ష్మీనారాయణస్వామి ఆశీస్సులు

## అందరి పైనా ఉండాలి

- ముద్రగడ గిరిబాబు





**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 7:**

శ్రీ అష్టలక్ష్మి సమేత లక్ష్మీ నారాయణస్వామి ఆశీస్సులు ప్రజలందరి పైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అష్టలక్ష్మీ సమేత లక్ష్మీనారాయణస్వామి దివ్య విగ్రహ ప్రతిష్ట, జీవ ద్వజ శిఖర మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆహ్వానం మేరకు ముద్రగడ గిరిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిబాబుకు వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గిరిబాబును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న గ్రామస్తులను అభినందించడమే కాకుండా, ప్రతి ఒక్కరూ ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఈ నెల 9న పిజిఆర్ఎస్

## కార్యక్రమం రద్దు

### కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ. పెన్ పవర్ జూన్ 7 :**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం ఈ నెల 9 న సోమవారం కాకినాడలో జరగ వలసిన కార్యమం అనివార్య కారణాల వల్ల రద్దు చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈ నెల 9 న కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో జరగ వలసిన కార్యక్రమం అనివార్య కారణాల వల్ల రద్దు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### ముగిసిన గ్రంథాలయ

# వేసవి విజ్ఞాన శిబిరం



**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 7 :**

పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో గత 40 రోజులు పాటు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు సభకు అధ్యక్షత వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాలంకి నాగరాజు మాట్లాడుతూ ఈ విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు కథలు, కథనాలు, సృజనాత్మక కృత్యాలు, క్రాఫ్ట్, పాటలు, పద్యాలు వంటి వాటిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విజ్ఞాన శిబిరం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగు, క్విజ్ పోటీల్లో విజేతలైన తాడిగడప వెంకట రసజ్ఞ లక్ష్మి వాగ్దేవి, రాయవరపు సత్యసాయి, రాయవరపు అయ్యప్ప, మల్లివలస లక్ష్మణ ప్రదీప్, మల్లివలస లక్ష్మి, ఓంకార్, రేహాన్, కోట హరినాథ్, కోట రీనాశ్రీ, మల్లివలస శ్రీరాం సందీప్, తదితరులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాళ్లపల్లి వెంకటేశ్వరరావు, తెలుగు ఉపాధ్యాయుడు తాడిగడప సుబ్బారావు, గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిధులలేమితో గొల్లపాలెం

### కుయ్యేరు రోడ్డు నిర్మాణపు పనులు జాప్యం

### మండిపడుతునతున్న ప్రజలు

### - మంత్రి సుభాష్ జోక్యం చేసుకుంటేనే పనులు ముందుకు

### మంత్రి వర్యా దయ చూపండి!

**కాజులూరు , పెన్ పవర్ జూన్ 8:**

కాజులూరు మండలంలోని గొల్లపాలెం నుంచి కుయ్యేరు వరకు నిర్మించాల్సిన ప్రధాన రహదారి పనులు దాదాపు ఏడాది కాలంగా జాప్యం అవుతూ రావడం గ్రామస్తులలో తీవ్ర అసంతృప్తికి కారణమైంది.ఈ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.32 కోట్లు మంజూరయ్యాయి.ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అప్పుడు రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా ఉన్న చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ చేతుల మీదగా ఘనంగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత, రోడ్డు పనులు ప్రస్తుత కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పున ప్రారం భించారు.అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పడి సుమారు ఏడాది గడుస్తున్నా, రోడ్డు పనులు పెద్దగా పురోగమించకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసహనం నెలకొంది.మట్టి గుంతలు, దుమ్ము ధూళితో ఉన్న ప్రస్తుత రహదారి కారణంగా రాకపోకలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. విద్యార్థులు, వృద్ధులు,అత్యవసర సేవలు అందుకోవాల్సిన వారందరికీ ఈ రహదారి ఒక పెద్ద అవరోధంగా మారింది. "ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన రోడ్డు ఇప్పుడు నిర్లక్ష్యం పాలవుతోంది. ప్రజల ప్రయాణాలకు ఇది మూలమైన మార్గం. ఇకనైనా ప్రభుత్వం గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలి," అని స్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. గొల్లపాలెం - కుయ్యేరు మార్గం పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాన్ని అందించాలనే ప్రజల ఆకాంక్షకు మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించాలన్నది మండల ప్రజల విజ్ఞప్తి.మండల కేంద్రమైన కాజులూరు గ్రామానికి పలు గ్రామాల ప్రజలు, ఉద్యోగులు రావాలంటే బెంబేలెత్తి పోతున్న జనం, మండలానికి ఇటీవల సాధారణ బదిల్లో భాగంగా వచ్చి ఉద్యోగులు తిరోగమన బాట పడుతున్నారు.కొత్తగా కాజులూరు మండలానికి బదిలీ కావాలంటే నై నై అంటున్న ఉద్యోగులు.ఆటో ఎక్కి రావాలన్న మహిళలు బాబోయ్ కాజులూరా?అనే పరిస్థితి నెలకొంది. మండల ప్రజలకోసమైనా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రోడ్డు పనులు వేగంగా ముందుకు సాగేందుకు చొరవ చూపండి మహా ప్రభో! అంటూ పలు గ్రామాల ప్రజలు మత్రికి మొరపెట్టకుంటున్నవైనం.మంత్రి జోక్యం చేసుకోవాలని సర్వాత్రా కోరుతున్నారు.







# కిర్లంపూడిలో ఘనంగా బక్రీద్ వేడుకలు



**కిర్లంపూడి, పెన్ పవర్,జూన్ 7:**
మండల కేంద్రమైన కిర్లంపూడి మదీనా జామియా మసీద్ లో బక్రీద్ వేడుకలు ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. బక్రీద్ వేడుకలను పురస్కరించుకుని మండలంలోని పలుగ్రామాల్లో ఉన్న ముస్లిం సోదరులు మండల కేంద్రమైన కిర్లంపూడి మదీనా జామియా మసీదుకు చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బక్రీద్ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడమే కాకుండా, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షాబుద్దీన్, మహమ్మద్ ఖయ్యుం భాష, ఎస్ కె కాలేషా, షరీఫ్, ఇబ్రహీం, బషీర్, ఎస్ కె కాజా, పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల
# నూతన కమిటీలను పూర్తి చెయ్యండి
### శ్రీనివాస్ మాదిగ

**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్-07:**
ఈ నెల రోజుల్లో ఎంఆర్పిఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నూతన కమిటీలను పూర్తిచేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్ మాదిగ తెలిపారు. శనివారం జిల్లా ముఖ్య నాయకులు సమావేశం





నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో 7 నియోజకవర్గంలో అన్ని మండల మరియు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు, ఎంఎస్పి అనుబంధ సంఘాల నూతన కమిటీలు ప్రతి గ్రామంలో నిర్మాణం జరగాలన్నారు. ప్రతి గ్రామంలో జులై 7 తేదీ దండోరా జండా ఎగర వెయ్యాలన్నారు. ప్రతి గ్రామంలో చదువుకున్న యువకులు మాత్రమే ఎమ్మార్పీఎస్ కమిటీ నాయకులు ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ రాజు మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు పలివెల పైడియ్య మాదిగ,కనపాల పెద్దిరాజు మాదిగ, తొత్రముడి శ్రీనివాస్ మాదిగ, గరికపూడి జేమ్స్ మాదిగ, బాలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి నారా లోకేష్ ఆపన్న హస్తం
### - ఏజెన్సీలో గడేసుల ఉండడం మన అదృష్టం అంటున్న బాధితులు



**కూనవరం, పెన్ పవర్, జూన్ 7 :**
మండలంలోని చూచిరేవుల గూడెం గ్రామానికి చెందిన సోడే రామకృష్ణ కు ఇటీవల ఆక్సిడెంట్ జరగడంతో వెన్నుపూసకు రెండు చోట్ల తీవ్రమైన గాయాలతో పాటు ప్రక్కటేముకలు విరిగాయి. బాధితుడు హైదరాబాద్ లోని వెల్నెస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సమాచారం తెలిసిన వెంటనే అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ వెంటనే స్పందించి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి 2.50 లక్షలు వైద్య ఖర్చులకు అందించారు. గతంలో కూడా అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుల సమాచారం తెలిసిన వెంటనే తన కుటుంబంలో ఒకరిలా భావించి ట్విట్టర్ ద్వారా నారా లోకేష్ దృష్టికి రంజిత్ తీసుకుని వెళ్లి అనారోగ్య సమస్యలను పరిష్కరించిన సందర్భాలు ఉన్నాయి. రంజిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందించే గుణం మన నాయకుడు నారా లోకేష్ కు ఉందని ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తున్న ఏకైక నాయకుడు మన లోకేష్ అని అన్నారు. ఏది ఏమైనా కష్టాల్లో ఉంటే తక్షణం స్పందించే యువ నాయకుడు గాడేసుల ఏజెన్సీలో ఉండడం మండల ప్రజలు, బాధితులు మన అదృష్టమని అంటున్నారు. నిరుపేద కుటుంబమైన సోడే రామకృష్ణ తల్లిదండ్రులు నారా లోకేష్, గడేసుల రంజిత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.


CHIEF MINISTER'S OFFICE
ANDHRA PRADESH
LOC No.53188 ; Dated: 06-06-2025

To
The Director,
Avs Wellness Hospitals
#7-1-27/2 &Amp;7-1-27/C/1 Tp
12, Pillar
No.1427,Ameerpet,Hyderabad-
500016, TELANGANA.

Sir,

Sub:- CMRF - Sanction of LOC under CMRF to Avs Wellness Hospitals towards treatment of the individual-Reg.

Ref:- Letter from Sri Nara Lokesh, Hon'ble Minister, along with its enclosures.

I am to request you to extend necessary treatment to Sri/Smt Sonde Ramakrishna, Chuchirevulagudem(R), Kunavaram, East Godavari from Chief Minister's Relief Fund for which Government assured an amount upto Rs. 2,50,000 (Two Lakh Fifty Thousand Rupees Only)

Necessary action shall be taken for providing treatment to the individual and submit the original bills after completion of the treatment to this office within ninety(90) days after discharge of the patient along with this original letter for reimbursement. After receipt of the original bills, the same will be scrutinized and amount will be released.

Note :- This letter of credit is valid for 30 days from the date of issue.

patient photo

Yours faithfully,
Assistant Secretary, CMRF
ASSISTANT SECRETARY
Chief Minister Relief Fund
Government of Andhra Pradesh
A.P. Secretariat, Velagapudi
Amaravati.

Copy to :
Sri Sonde Ramakrishna, Mobile: 9398151190.
Sri Nara Lokesh, Hon'ble Minister.

Scanned with CamScanner

## 21వ డివిజన్లో నీటి సమస్యను పరిష్కరించిన
# జనసేన నాయకులు మండపాక

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 7 :**
గత నాలుగు రోజులుగా మునిసిపల్ కొళాయిలు రాక అవస్థలు పడుతున్న 21వ డివిజన్ ప్రజలు ఈ విషయాన్ని జనసేన నాయకులు మండపాక దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకు రాగానే కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏఈ మరియు ఇతర అధికారులతో మాట్లాడి వాటర్ ట్యాంక్ ను తీసుకురావడం ద్వారా సమస్యను పరిష్కరించారు ఈ సందర్భంగా వెంటనే స్పందించిన కాకినాడ కార్పొరేషన్ ఎఇ మరియు అధికారులకు మండపాక దుర్గాప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు అదే విధంగా తమ సమస్యను అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించిన 21వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు మడపాక




దుర్గాప్రసాద్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 21వ డివిజన్ ఇంచార్జ్ శేషగిరి పాల్గొన్నారు ఈ సందర్భంగా మండపాక దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే తక్షణ పరిష్కారం చేయడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని స్థానిక సమస్యలను పరిష్కరించి ప్రజలకు మేలు చేయాలనేదే పవన్ కళ్యాణ్ లక్ష్యమని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు జనసైనికులుగా తామంతా కృషి చేస్తున్నామని అన్నారు.

# ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మికత ఎంతో అవసరం
### -జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

**కిర్లంపూడి, పెన్ పవర్,జూన్ 7 :**
ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మికత ఎంతో అవసరమని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో శ్రీశ్రీశ్రీ అష్టలక్ష్మి సమేత లక్ష్మీనారాయణ స్వామి దివ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రమేష్ కు సాదర స్వాగతం పలికి,సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లపు దొరబాబు, కాళ్ల తాతీలు, కాళ్ల వెంకటేష్,నాగబోయిన శివ, బోండా నంది బాబు, బోండా రమణ, ఎల్ వి వి సత్యనారాయణ, చిక్కాల కల్కి భగవాన్,పెంటకోట శ్రీరాములు,వి రాజు, అడ్డూరి పద్మరాజు తదితరులు పాల్గొన్నారు



# జూన్-13 నుండి విత్తన అమ్మకాలు
### డా.టి శ్రీనివాస్



**పెనుమంట్ర,పెన్ పవర్,జూన్-07 :**
మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో రైతులకు విత్తనాల అమ్మకం జూన్ -13 నుండి స్టాక్ ఉన్నంత వరకు విక్రయాలు చేపడుతున్నట్లు పరిశోధన స్థానం సహ సంచాలకులు డా.ఈ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాక్ తక్కువగా ఉన్న రకాలు కిలో పాకింగ్ లో మాత్రమే ఇవ్వబడునని తెలిపారు. రైతులు బ్రీడర్, ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ రకాల విత్తన తరగతుల దిగుబడిలో ఎటువంటి వ్యత్యాసము ఉండదని తెలిపారు. కావున రైతులు కిలో రూ. 77.80/- ఖరీదు ఉన్న బ్రీడర్ విత్తనం కొనుగోలు చేసి సాగు ఖర్చు పెంచు కోరాదని తెలిపారు. విత్తన అమ్మకాలు కేవలం కార్యాలయం పని దినాలలో ఉదయం 9.00 గంటల నుండి 11.00 గంటల వరకు, మధ్యహ్నాం 2.00 గంటల నుండి 4.00 గంటల వరకు అమ్మకాలు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ పేమెంట్ సౌకర్యం కూడా కలదు. గ్రామం లేదా మండలం రైతులందరూ కలిసి 50 బస్తాల కన్నా ఎక్కువ కొనుగోలు చేసినట్లైతే ట్రాన్స్ పోర్ట్ లో వారి ప్రాంతాలకే టుపే ద్వారా విత్తనం పంపడం జరుగుతుందన్నారు. ధృవీకరణ విత్తనం ఒకసారి తీసుకుంటే ఆ విత్తనాన్ని మూడు పంటల వరకు వాడుకోవచ్చు అని తెలిపారు.

# ఘనంగా లయన్స్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**కాకినాడ, పెన్ పవర్ జూన్ 7 :**
స్థానిక ఎన్.ఎఫ్.సి.ఎల్ రోడ్డు వద్ద ఉన్న చిట్నీడి శ్రీనివాస్ గృహం లో లయన్స్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. లయన్స్ గవర్నర్లయన్ ఈశ్వర్ కుమార్ ముఖ్య అతిధి గా విచ్చేసి మాట్లాడుతూ"లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 1917 జూన్ 7 న మెల్విన్ జోన్స్, చికాగోకి చెందిన వ్యాపారని మెరికల్లాంటి వ్యాపారులు,తమ వ్యాపార రంగంలో,తమ తెలివితేటలతో, తమ శ్రమ తో, తమ శక్తితో, విజయం సాధిస్తున్నారని, 'ఏదో ఒక సేవ, సమాజంలోని ఎవరికో ఒకరికి,చేయక పోతే, మనం కూడా అభివృద్ధి చెందలేమని, సమాజం అభివృద్ధి చెందుతుందని,ఈ వ్యవస్థ స్థాపించి,లయన్సు క్లబ్బు సభ్యులుగా (వీరిని 'లయన్సు' అంటారు. వీరి పేరు ముందు 'లయన్' అని చేరుస్తారు) సమాజ సేవ యొక్క గొప్పతనాన్ని గుర్తించామని ,ఆనాటి నుంచి 'లయన్స్ క్లబ్' అంటే 'సమాజ సేవ', 'ప్రజా సేవ' లకి ప్రతిరూపంగా మారిందని. రోగులకు, 'రెడ్ క్రాస్', 'రెడ్ క్రిసెంట్', 'నర్సుల సేవలు' ఎలాగోబీ 'సమాజ సేవ', 'ప్రజా సేవ' లకు 'లయన్స్ క్లబ్' కూడా అలాగే అని, 'లయన్సు' ముఖ్య ఉద్దేశం ' మేము సేవ చేస్తాము' అని తెలిపారు.ఈ కార్యక్రమం లో డా అడ్డాల సత్యనారాయణ,వినోద్, మెట్ట రాధ,తలారి రామచంద్ర రావు,బామిరెడ్డి ,పులవర్తి శ్రీరామచంద్ర మూర్తి, పలువురు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## అమరావతిపై అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై
# కఠిన చర్యలు తీసుకోవాలి
### మావులూరి రాగిణి సురేష్ నాయుడు




**కాకినాడ.పెన్ పవర్ జూన్ 7 :**
ఆంధ్రుల రాజధాని అమరావతిపై అభ్యంతర కర వ్యాఖ్యలు ఆంధ్రుల మనోభావాలు దెబ్బతీసే విధంగా సాక్షి ఛానల్ లో ప్రసారం చేసిన జర్నలిస్టులు కృష్ణంరాజు శ్రీనివాసులపై కేసులు నమోదు చేయాలని కాకినాడ జనసేన నాయకురాలు మావులూరి రాగిణి సురేష్ డిమాండ్ చేశారు ఎంతో చరిత్ర కలిగిన పంచారామాలలో ప్రసిద్ధిగాంచిన అమరావతిని వేశ్యల రాజధానిని చేసిన వ్యాఖ్యలు మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని రాష్ట్రాల్లోని మహిళలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో మహిళలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు దీనిపై టెలికాస్ట్ ఫుటేజ్ ఆధారంగా యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు తో పాటు ఆ వ్యాఖ్యలను చేసిన జర్నలిస్టు కృష్ణ రాజు పై చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

## జూన్ 9న అన్ని జిల్లాల,
# నియోజకవర్గాల విజన్ ప్లాన్ ఆవిష్కరణ
### కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 7 :**
ఈ నెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. అన్ని జిల్లాల, నియోజకవర్గాల విజన్ ప్లాన్ ఆవిష్కరించనున్నారని, ఇందుకు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కోర్ట్ హాలులో విజన్ ప్లాన్ పై సంబంధిత అధికారులు, జిల్లా, నియోజకవర్గ స్థాయి విజన్ ప్లాన్ ఆవిష్కరణ, రైసింగ్ స్టార్స్ అవార్డ్స్ ప్రధాన ఉత్సవ కార్యక్రమం, జిల్లాలో గత జూన్ ఇప్పటివరకు పూర్తయిన పనులు ప్రారంభోత్సవాలు, మంజూరు చేసిన పనులు శంకుస్థాపనలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా, నియోజకవర్గాల విజన్ ప్లాన్ ను ఆవిష్కరించనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు జిల్లాలోనూ, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు , నియోజక వర్గ స్థాయి అధికారులు నియోజకవర్గంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఏ నియోజకవర్గంలో టీంతోనైనా ముఖ్యమంత్రి నేరుగా విజన్ ప్లాన్ పై మాట్లాడే అవకాశం ఉందని, అందుకు తగిన విధంగా అధికారులు అందరూ సిద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. 9వ తేదీనే జిల్లాలో 10వ, తరగతి ఇంటర్మీడియట్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు ప్రధానం, నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమం బాలాజీ చెరువులో గల టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు,వారి తల్లిదండ్రులను ఆహ్వానించడం వారికి రిజిస్ట్రేషన్ వారి



బయోడేటాలు తీసుకోవడం తదితర కార్యక్రమాలు,మీటింగ్ నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ నెల 11వ తేదీన ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు పూర్తి చేసిన పనులు ప్రారంభోత్సవం చేపట్టాలని, నూతనంగా మంజూరు చేసిన పనులకు శంకుస్థాపనలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నియోజకవర్గం స్థాయి కార్యక్రమం ఎక్కడ ఏర్పాటు చేయాలనేది సంబంధిత నియోజకవర్గం శాసనసభ్యులతో సంప్రదించి వారి నిర్ణయం మేరకు కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహించేటప్పుడు అన్ని శాఖలు ఇప్పటివరకు పూర్తయిన పనులు ప్రణాళిక ప్రకారం ప్రారంభోత్సవాలు చేపట్టాలని, మంజూరు అయిన పనులకు శంకుస్థాపనలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా , డిఆర్ఓ జె.వెంకట్రావు , వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో

# యోగ ఒక భాగం కావాలి

## జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగలి

## జిల్లా అంతటా యోగాంధ్రకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహణ



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 7 :**
వివిధ వృత్తులలో పని చేస్తున్న ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని జిల్లా కలెక్టర్ షన్మోహన్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం చేపట్టిన ప్రత్యేక యోగా కార్యక్రమం శనివారము కాకినాడ మెయిన్ రోడ్డు టూ టౌన్ పోలీస్ నుంచి ఎల్ఐసీ బిల్డింగ్ సెంటర్ వరకు నిర్వహించారు.ఈ యోగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, అడిషనల్ ఎస్పీ మనిష్ పాటిల్ దేవరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు, పాడా పీడీ చైత్ర వర్షిణి, కాకినాడ ఆర్డీవోఎస్.మల్లిబాబులతో పాటు సుమారు 7 వేల మంది ఉపాధ్యాయులు హాజరై యోగాసనాలు సాధన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లాలో గత నెల మే 21 నుంచి ఈ నెల 21 వరకు నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నమన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి ఇప్పటివరకు 8.5 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో శనివారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాల ఉపాధ్యాయులతో భారీ స్థాయిలో యోగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 7 వేల మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ యోగ సాధన కేవలం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు వరకు మాత్రమే పరిమితం కాకుండా నిత్య జీవితాల్లో యోగాను ఒక భాగం చేసుకోవాలన్నారు. యోగాను రోజు సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతోపాటు వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న వారు మరింత సమర్థతతో విధులు నిర్వర్తించేందుకు యోగ దోహద పడుతుందని ఆయన తెలిపారు.జిల్లా అంతటా ఈ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతొందని తెలిపారు. జూన్ 21న జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో యోగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకుని నిర్వహించడం జరుగుతుందన్నారు.శనివారం జరిగిన యోగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులను ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా అధికార యంత్రాంగానికి పూర్తి సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరం మాట్లాడుతూ..మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంల్లో భాగస్వామ్యం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్క పౌరుడికి ఆరోగ్యం చాలా అవసరమని, నిత్యం వివిధ రకాల మందులు వాడుతూ ఆరోగ్యం పాడు చేసుకోకుండా యోగ సాధన చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. గౌరవ దేశ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో దృఢ సంకల్పంతో యోగ కార్యక్రమాలు నిర్వహించుకోవడం శుభ పరిణామని ఆయన తెలిపారు. యోగ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో అత్యంత ప్రతిష్టంగా నిర్వహిస్తున్న జిల్లా అధికార యంత్రాంగాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర మంతట పండుగ వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి.. పరిశుభ్రత, పచ్చదనం వంటి కార్యక్రమాలతో పాటు అందరి ఆరోగ్యంపైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తు యోగాంధ్ర కార్యక్రమం కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రాచీన కాలం నుంచి భారతదేశంలో యోగాకు ప్రత్యేక స్థానం ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ గుర్తు చేశారు. మన పూర్వీకులు యోగాను సాధన చేయడం ద్వారానే ప్రశాంతమైన జీవనాన్ని గడిపారన్నారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకుని మనం కూడా యోగా సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె తెలిపారు.కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగ దే సందర్భంగా మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా గురించి గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలనేది గౌరవ ముఖ్యమంత్రి ఉద్దేశమని ఆయన తెలిపారు.రోజువారి దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని దాని నుంచి బయటపడడానికి యోగ తప్పనిసరి అన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాలుగా చేస్తున్న యోగవల్ల 80 సంవత్సరాలు అయిన కూడా ఇంకా



ఎంతో ఎనర్జిటిక్ గా పనిచేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షకులు రామానంద అందరిచేత ప్రజలు, అధికారులు, యువత మహిళలతో ఆసనాలు సాధన చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆయుష్ వైద్య అధికారి అలీ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జూన్ 7 :** ప్రముఖ పుణ్యక్షేత్రం, ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్ఠింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## జోలపుట్టులో ఘనంగా బక్రీద్ వేడుకలు.

- త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్07.** బక్రీద్ పండుగను జోలపుట్టులో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో గల జోలపుట్టు మసీదులో జోలపుట్టు, ముంచంగిపుట్టు, సోగోర్ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకొని నమాజ్ చేసుకున్నారు. సత్యానికి ప్రతీక బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకొని మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సహోదర భావాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆయన చేసిన బోధను గుర్తు చేసుకుని బక్రీదు పర్వదినాన ప్రత్యేక నమాజ్ చేసుకొని ఒకరికొకరు బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబికులకు, స్నేహితులకు, బంధుమిత్రులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో హామాం జాకీర్ హుస్సేన్, ఎండి సులేమాన్, ఎండి మున్నా, ఎండి బాషా, ముస్తఫా ఎండి వల్లి, మహ్మద్ గౌస్, అజ్జు, చున్నా, జాకీర్, అన్వర్, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారికి వైభవంగా స్వర్ణ తులసీదళార్చన







**సింహాచలం, పెన్ పవర్, జూన్ 7 :** శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో
ప్రతి ఏకాదశి రోజున వైభవంగా స్వామివారి స్వర్ణ తులసీదళార్చన నిర్వహించారు. ఆలయ వైదిక సిబ్బంది, అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు తులసి దళాలతో అత్యంత వైభవంగా జరిపారు. స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణ తులసీదళార్చన అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ తులసీదళార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజుస్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి, వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామివారి స్వర్ణ తులసీదళార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## శెట్టి సత్యవతి పార్థివ దేహాన్ని నివాళులు




శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**చింతపల్లిపెన్ పవర్ జూన్ 7:–** చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ పరిధిలో వాముగెడ్డ గ్రామానికి చెందిన ఏఎస్ఐ శెట్టి చిన్నయ్య పడాల్ కుమార్తె శెట్టి సత్యవతి అనారోగ్యంతో ఈరోజు తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్తను తెలుసుకున్న పాడేరు శాసన సభ్యులు మరియు వైసీపీ జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు వాముగెడ్డ గ్రామానికి వెళ్లి సత్యవతి పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. కుమార్తెను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న తల్లిదండ్రులకు మరియు కుటుంబసభ్యులకు ఓదార్పు చెప్పారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య, మాజీ జెడ్పిటిసి మచ్చల మత్స్యరాజు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు కంకిపాటి రామారావు, నాయకులు సుమర్ల సూరిబాబు, సాగిన గంగన్న పడాల్, కరుణానిధి, గంగన్నదొర, చైతన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభముగా శ్రీ లక్ష్మీనారాయణస్వామివారి కళ్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 7 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలంలో శ్రీ లక్ష్మీనారాయణస్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. కళ్యాణ అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వైయస్ షర్మిల రెడ్డి రాష్ట్ర వ్యాప్త పర్యటన.

### పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఈ నెల 9 వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్త పర్యటన



**గుమ్మలక్ష్మీపురం జూన్ 7 పెన్ పవర్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టే చర్యలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఈనెల 9 వ తేదీ నుండి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేపట్టనున్నారు. ఈ మేరకు అధిష్ఠాన వర్గం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు తెలిపారు.
శనివారం ఆయన నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో విలేకరులతో మాట్లాడుతూ...
మూడు విడతలుగా జరుగనున్న ఈ పర్యటన తిరుపతి జిల్లాలో ప్రారంభమై, కృష్ణా జిల్లాలో ముగియనున్నదని, ఇందుకు గాను, ఈ నెల 20 వ తేదీన పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో వైఎస్ షర్మిలా రెడ్డి పర్యటించనున్నారు. ఈ మేరకు ' పాడేరు' లో బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు.
ఈ పర్యటనల్లో జిల్లాల్లో గల సమస్యలను తెలుసుకొని జిల్లా కాంగ్రెస్ బలోపేతానికి కార్యాచరణ రూపొందించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవానికి కృషి చేస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అహ్మదాబాద్ తీర్మానంలో పొందు పరచిన పలు అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి జిల్లాలో జరిగే ఈ సమావేశాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్, డిపార్ట్మెంట్, సెల్స్, జిల్లా మరియు నగర కాంగ్రెస్ కమిటీ నాయకులు, అసెంబ్లీ కో - ఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పని సరిగా పాల్గొనవలసిందిగా పార్టీ అధిష్ఠానం ఆదేశించినట్లు చిన్నారావు పేర్కొన్నారు.

## పల్లా మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ

అనకాపల్లి, పెన్ పవర్ జూన్ 7: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి పట్ల అనకాపల్లి ఎం.పీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
టీడీపీ కోసం 1989 నుండి విశేషంగా సేవలందించిన పల్లా సింహాచలం గారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.
1994లో విశాఖపట్నం-2 నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజలకు అద్భుతమైన సేవలందించారని కొనియాడారు.
విశాఖ ప్రజలకు ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివని, ఆయన్ని కోల్పోవడం బాధాకరమని అన్నారు.
భగవంతుడు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఘనంగా బక్రీద్ పండగ వేడుకలను నిర్వహించిన ముస్లిం సోదరులు




**గాజువాక:పెన్ పవర్, జూన్ 07:**పారిశ్రామిక ప్రాంతం గాజువాకలో ఈదుల్ జుహా బక్రీద్ పండుగను పురస్కరించుకొని అజిమాబాద్ సున్ని జామా మసీదు నుండి శాంతియాత్రగా బయలుదేరి కణితి రోడ్డు మదీనా మసీదు వారిని కలుపుకొని బీసీ రోడ్లో బాబా సయ్యద్ మదీనా షా ఔలియా దర్గా వద్ద గౌసియా మసీదు సభ్యులను కలుపుకొని బీసీ రోడ్ల గల ఈద్గా మైదానంలో బక్రీద్ ఈద్ నమాజ్ ప్రార్ధనలు చేశారు .ఈద్ నమాజును అజిమాబాద్ సున్ని జామా మసీదు ఇమామ్ అయినటువంటి శాకీర్ చదివించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు మరియు అజీమాబా సున్నిజామా మసీదు ము త వల్లి మదిన వల్లి , రిజ్వాన్ ,షౌకత్ అలీ ,రజివుల్లా రహమాన్ లుక్మాన్ ,కార్పొరేటర్ ఇమ్రాన్, ఆన్సర్ వల్లి ,జబ్బార్ మోతి ఇషాక్ ,ఎండి ముర్తజ ,అమీర్ నన్న, అన్వర్ మున్వర్ ,గున్న జావేద్, జహంగీర్ సాలెహిన్ యూత్ కమిటీలు అంజుమన్ సీరతున్ నబి నూర్ పార్టీ అంజుమన్ గౌస్ పార్టీ మదీనా పార్టీ గౌసియా నౌ జవాన్ సొసైటీ రాజా పార్టీ కే జి ఎన్ పార్టీ ముస్లిం యూత్ లు మరియు ఈద్గా మైదానంలో వేలాది మంది ముస్లిం సోదరులు బక్రీద్ నమాజ్ చదువుకొని పరస్పరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు.

# తక్షణమే గ్రామీణ ఉపాధి హామీ కూలీల బకాయిలను విడుదల చేయాలి



**అనకాపల్లి, పెన్ పవర్, రూరల్, జూన్ 7:** వెంకుపాలెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాట్లాడుతూ స్వ గ్రామాలలోనే పనులు కల్పించి వలసలు నివారించాలని చట్టపరంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు

కూలీలలో ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని అన్నారు కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారం రోజుకు రూ 309 వేతనం చెల్లించాలని వియ్యపు రాజు కోరారు

అవసరమైన పనిముట్లు వేసవి అలవెన్స్, మంచినీరు, మజ్జిగ ప్రథమ చికిత్స కిట్లు, టెంట్లు ఇవేవీ ప్రభుత్వం నుంచి అందట్లేదని గతంలో ఇవన్నీ అరకొరగా ఉండేవని పదేళ్లగా ప్లే స్లిప్పులు, మెడికల్ కిట్లు, గాని టెంట్లు, ఇవేవీ ప్రభుత్వం నుంచి అందలేదని కూలీలు వాపోయారు అన్నారు తక్షణమే ప్రభుత్వం నుంచి అందాల్సినవన్నీ తక్షణమే అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలపరిచి కూలీల వలసల నివారణకు తగు చర్యలు చేపట్టాలని ప్రతి కుటుంబానికి 200 రోజుల పని దినాలను 700 రూపాయల వేతనం కల్పించే విధంగా ప్రభుత్వాల చొరవ తీసుకోవాలని తద్వారానే వలసలు వెళ్లకుండా స్వ గ్రామాలలోనూ ప్రజలు జీవిస్తారని అన్నారు

# కశింకోట నూరి మసీదులో బక్రీద్ వేడుకలు.



**కశింకోట, పెన్ పవర్, జూన్ 7:**నూరి మసీదులో బక్రీద్ వేడుకలు ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనల మధ్య స్నేహభావాన్ని పెంపొందించుకుంటూ ఆనందంగా జరుపుకున్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా మేజర్ పంచాయతీ కశింకోట నూరి మసీదులో మత గురువు జియా హుల్ రెహమాన్ సమక్షంలో పవిత్ర ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్ అల్ అదా (బక్రీద్) త్యాగానికి ప్రతీక ఈ పండుగ అన్నారు ఖురాన్ ప్రామాణికంగా అల్లా ఆదేశానుసారం ఇబ్రహీం ప్రవక్త తన కుమారుడైన ఇస్మాయిల్ బలి ఇవ్వడానికి తీసుకువెళ్లే సంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచంలోని ముస్లింలు జరుపుకునే వార్షిక పండుగ నేడు మనం జరుపుకుంటున్నామన్నారు.

బక్రీద్ అంటే బకర్... ఈద్ అని అర్థం బకర్ అంటే జంతువు అని ఈద్ అంటే పండుగ జంతువును ఖుర్బానీ (దానం) ఇచ్చే పండుగ కాబట్టి దీనిని బక్రీద్ అన్నామన్నారు. టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు, నూరి మసీదు నూతన అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ ఎస్ కె రెహమాన్ (బాబర్) మాట్లాడుతూ ,భక్తికి విశ్వాసానికి, త్యాగనిరతికి, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఈ బక్రీద్ పర్వదినాన్ని సమాజంలో ఐక్యత, సోదర భావం, సౌభ్రాతృత్వం పరిమళించేలా మనం ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. నిస్వార్థమైన ఆత్మీయత అనుబంధాలు వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు ఈ సందర్భంగా ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు మాజీ అధ్యక్షులు షెహద్ రెహమ్ తుల్లా , హాజీ హసన్ మాస్టారు, ఎం ఏ రబ్బాని, ఎస్. ఎం.ఎం.ఏ అలీ, సయ్యద్ మహబూబ్ సుభాని, అబ్దుల్ రజీక్ ,సయ్యద్ అన్వర్, ముస్తఫా, అబ్దుల్ రషీద్ ఖాన్, ఇంతియాజ్ షరీఫ్, ఎం ఏ షఫీ, ఎంఏ మున్నా, షేక్ గౌస్, షేక్ సత్తార్, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ



**గాజువాక: పెన్ పవర్ , జూన్ 07:**జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో తిత్తి రామ్మూర్తి లీలావతి దంపతుల కుమారుడు నారాయణరావు , కుమార్తె కొవిరి జానకి, సత్య రావ్ దంపతులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. గడిచిన మూడు రోజులు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన ఆలయ కమిటీ వారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐక్యరాజ్యసమితి మార్గదర్శకాలు

- సహకార బ్యాంకులను ప్రోత్సహించాలని. అభివృద్ధికి కృషి చేయాలని
- విశాఖ కోఆపరేటివ్ బ్యాంకుకు షెడ్యూల్డ్ హెూదా కోసం పాలకవర్గం కృషి
- 2024- 25 ఆర్థిక సంవత్సరం 71.77 కోట్లు రూపాయల నికర లాభం
- 2025-26 ఆర్థిక సంవత్సరాంతానికి రూ.8,600 కోట్లకు వ్యాపార లక్ష్యం
- చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు వెల్లడి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 7 :**2024- 25 ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి పన్నుల అనంతరం 71.77 కోట్లు రూపాయల నికర లాభంతో పాటు, బ్యాంకు కు అన్ని అర్హత లు ఉన్నందున రిజర్వ్ బ్యాంకు ద్వారా షెడ్యూ ల్డ్ హెూదా లభించగలదని పాలకవర్గం విశ్వాసం తో ఉన్నదని ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాం క్ లిమిటెడ్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు తెలియజేశారు.శనివారం ద్వారకానగర్ లో ఉ న్న విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ ప్రధాన కార్యాల యం సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చైర్మన్ రాఘవేంద్రరా వు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐక్యరాజ్యసమితి మార్గదర్శకాలు అనుగుణం గా సహకార బ్యాంకులను ప్రోత్సహించాలని. అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమాజం లో ఆర్థిక సమానత్వం సాధించడానికి సహకార బ్యాంకులో కృషి చేస్తున్నాయని తెలిపారు. మోసపూరిత ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మోసా లతో అడ్డుకట్టు వేయాలని కోరారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను.సహకార బ్యాంకులను రక్షించాలన్నారు. దేశంలోనే మల్టీ స్టేట్ కోఆప రేటివ్ అర్బన్ బ్యాంక్గా పేరొందిన విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ కు సుదీర్ఘ విరామం తర్వాత ఇటీవల ఒక సహకార అర్బన్ బ్యాంకుకు షెడ్యూల్ హెూదాను రిజర్వ్ బ్యాంకు ఇచ్చినందున 2025-26 ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి బ్యాంకుకు అన్ని అర్హతలు ఉన్నందున షెడ్యూల్ హెూదా లభించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలోని 1472 అర్బన్ సహకార బ్యాంకులలో 49 బ్యాంకులు షెడ్యూల్డ్ హెూదాను పొందగా వాటితో పోల్చుకున్నా, ఆ బ్యాంకులలోని అత్యధిక బ్యాంకులకన్నా విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ అనేక అంశాలలో మెరుగైన పనితీరును కనబరుస్తున్నదని అన్నారు.అంకితభావం కలిగిన సిబ్బంది, నిజాయితీపరులైన ఖాతాదా రులు ఈ సంస్థ పురోభివృద్ధికి మూలస్థంభా లుగా నిలిచారన్నారు. సిద్ధాంతాలతో రాజీపడ కుండా రానున్న కాలంలోనూ వ్యవస్థాపకులు, మార్గదర్శకుల స్ఫూర్తితో ముందుకు సాగేందు కు, నిబద్ధతతో కృషి చేసేందుకు పాలకవర్గం పునరంకితమౌతున్నదన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరాంతానికి రూ.8,600 కోట్లకు ఆర్థిక లావాదేవీలు చేర్చడం లక్ష్యంగా ఈ ఏడాది మరో 5 బ్రాంచిలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేయుచున్నదన్నారు. ఈ ఏడాది చివరకు నూజివీడు, తెనాలి, అమలాపురం, హైదరాబా ద్, విశాఖపట్నంలలో క్రొత్తగా 5 బ్రాంచిలను ప్రారంభించుకొని బ్రాంచిల సంఖ్య 60 కు చేర్చా లని లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు ది విశాఖప ట్నం కోఆపరేటివ్ బ్యాంకు విశాఖ నగరంలో 1916 ఫిబ్రవరి 5వ తేదిన కార్యకలాపాలను ప్రారంభించి 110వ సంవత్సరంలో కార్యకలాపా లు నిర్వహిస్తున్నదన్నారు. బ్యాంకు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 51 బ్రాంచిలు మరియు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో 4 బ్రాంచిలు కలిగి ఉండి, మొత్తం 55 బ్రాంచిల తో బహుళ రాష్ట్రాల సహకార అర్బన్ బ్యాంకు గా కార్యకలాపాలు నిర్వహిస్తున్నదన్నారు. దేశంలో ఉన్న నాన్-షెడ్యూల్డ్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులలో అతి పెద్ద బ్యాంకుగా ఉన్న విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్, సహకార సూత్రాలను త్రికరణశుద్ధిగా పాటించడంలో తన ప్రత్యేకతను చాటుకుంటోందన్నారు. డిపాజిట్దారులను కూడా మెంబర్లు (సభ్యులు) గా చేర్చడం ద్వారా, బ్యాంకు పాలకవర్గ నిర్ణయా లలో వారి భాగస్వామ్యాన్ని కలిగించడం, ప్రతి బ్రాంచీ నందు మహాజన సభలు నిర్వహించి, ఆ సభలలో బ్రాంచికి సంప్రదింపుల కమిటీలను ఎన్నికల ద్వారా ఏర్పాటు చేసి బ్యాంకు దైనం దిన కార్యకలాపాలలో వారిని పాత్రదారులను చేయడానికి ప్రయత్నిస్తున్నద అంతేకాకుండా, మొత్తం 55 బ్రాంచిలలో సభ్యుల మహాజనసభ లు నిర్వహించడం, తద్వారా బ్యాంకు విధి విధానాలలో అత్యధిక సంఖ్యాక సభ్యులను భాగస్వాములను చేయడం ద్వారా సహకార సూత్రాలలో ప్రధానమైన ప్రజాస్వామిక పని విధానాలతో సహకారసంస్థను నడిపించడంలో తన నిబద్ధతను చాటుకుంటోంది. ఈ ఏడాది మొత్తం 55 బ్రాంచిలలోనూ కలిపి 49 వేలకు పైగా సభ్యులు మహాజనసభలలో పాల్గొనడం ఒక రికార్డు. సహకార బ్యాంకులు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులుగా రూపాంతరం చెందేందుకు రిజర్వుబ్యాంకు అనుమతులు ఇస్తున్నా, సహకార సూత్రాలకు తిలోదకాలు ఇవ్వకుండా విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు తనదైన ప్రత్యేక విధానాలతో, బ్యాంకింగ్, సహకార సుత్రాల మధ్య సమతుల్యాన్నిపాటిస్తూ, పురోగ మన బాటలో పయనిస్తోందన్నా రు.దేశంలోని 1472 అర్బన్ సహకార బ్యాంకులలో 49 బ్యాం కులు షెడ్యూల్డ్ హెూదాను పొందగా వాటితో పోల్చుకున్నా, ఆ బ్యాంకులలోని అత్యధిక బ్యాంకులకన్నా విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ అనేక అంశాలలో మెరుగైన పనితీరును కనబరుస్తున్నదని ఈ క్రింది వివరాలను పరిశీలిస్తే అర్ధమౌతుందని తెలియజేశారు.

2025 మార్చి 31 నాటికి దేశంలోని షెడ్యూల్డ్ అర్బన్ బ్యాంకులలో బ్యాంకు స్థానం షేర్ ధనం మూడో స్థానంలో ఉందన్నారు. రిజర్వులు, మిగులు నిధులు 16, డిపాజిట్లు 15, రుణాలు 14, వడ్డీ ఆదాయం 14, మొత్తం ఆదాయం 14, డిపాజిట్లపై చెల్లించిన వడ్డీ 14, నికర లాభం 10, క్యాపిటల్ టూ రిస్క్ ఎస్సెట్ టు రేషియో 11, కాస్ట్ ఆఫ్ డిపాజిట్ 01, బ్రాంచీలు 55, సభ్యులు1,11,593, షేర్ దనం 339.55 కోట్లు, డిపాజిట్లు 4354.73 కోట్లు, పన్నుల అనంతరం నికర లాభం 71.77 కోట్లు , నిరర్థక ఆస్తులు 0 స్థానాల్లో ఉన్నాయన్నారు.బ్యాంకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆరోగ్య బీమా పథకం ద్వారా సభ్యులకు వైద్య బీమా,మరణించిన సభ్యుల కుటుంబానికి వారి షేరుధనానికి సమానంగా కనిష్టంగా రూ.5,000 లు గరిష్టంగా రూ. లక్ష వరకు ఉచిత జీవిత బీమా సౌకర్యం (షరతుల కు లోబడి).ఇస్తున్నామన్నారు. ప్రమాదంలో మరణించిన సభ్యుల కుటుంబానికి రూ.50,00 0ల అదనంగా చెల్లింపు చేస్తున్నామని చెప్పా రు.సభ్యుల పిల్లలకు విద్యా పురస్కారాలు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు అమలు చేస్తున్న పై సంక్షేమ పథకాల ద్వారా 2542 మంది సభ్యులకు అందించిన ఆర్థిక సహాయం రూ.5.57 కోట్లు ఉందన్నారు. దీనితో పాటు 2024 జూన్ 23న జరిగిన 109వ వార్షిక మహాజనసభ నిర్ణయం మేరకు రూ.38.80 కోట్లను సభ్యులకు వారి షేరుధనంపై డివిడెండ్గా బ్యాంకు చెల్లించిందన్నారు.ఋణ వాయిదాలు సక్రమంగా చెల్లించిన ఋణగ్రహీతలకు వారు చెల్లించిన వడ్డీలో 4 శాతం రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద 318 మంది ఋణగ్రహీతలు ఈ ఏడాది రూ.35.31 లక్షలు మేరకు ప్రయోజనం పొందారన్నారు.

1984-85 సం॥లో రూ.2.91 కోట్ల కార్యకలాపాలతో ఉన్న బ్యాంకు 2024-25 నాటికి రూ.7791,20 కోట్ల స్థాయికి చేరుకున్నదన్నారు. అలాగే 1984-85 లో 3661 మంది సభ్యులతో రూ. 9 లక్షల షేరుధనం మాత్రమే కలిగిన బ్యాంకు 2024-2025 నాటికి 1,11,593 మంది సభ్యులు, రూ.389.55 కోట్ల షేరుధనంతో దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద సహకార అర్బన్ బ్యాంకుగా స్థానం సంపాదిం చుకుంది. సహకార సూత్రాలు, విలువలకు కట్టుబడి పని చేస్తూ, సమాజంలోని వివిధ వర్గాల అవసరాలకి తగినట్లుగా సేవలు అంది స్తూ ఆయా వర్గాల మన్ననలు అందుకొనుచు న్నది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి దాదాపు రూ.7,800 కోట్లకు చేరుకున్నదన్నారు.బ్యాంకు ఇంచార్జ్ సీఈవో వి.వి.బి.వరలక్ష్మి మాట్లాడుతూ బ్యాంకు భవిష్యత్ ప్రణాళికలలో 2025-26 ఆర్థిక సంవత్సరాంతానికి రూ.8,600 కోట్లకు ఆర్థిక లావాదేవీలు చేర్చే లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. ఈ ఏడాది మరో 5 బ్రాంచిలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నా రు. ఈ ఏడాది చివరకు నూజివీడు, తెనాలి, అమలాపురం, హైదరాబాద్ మరియు విశాఖప ట్నంలలో క్రొత్తగా 5 బ్రాంచిలను ప్రారంభించుకొని బ్రాంచిల సంఖ్య 60 కు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు నాటి వ్యవస్థాపకుల నుండి ప్రస్తుత పాలకవర్గం వరకు నిబద్ధతతో, సహకార సూత్రాలకు కట్టుబడి పని చెయ్యడమే ఈ సంస్థ పురోభివృద్ధికి బాటలు వేసిందన్నారు. ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు బ్యాంకులపై ప్రజల విశ్వాసాన్ని సృతీస్తున్న దశలోనూ పాలకవర్గం చేపడుతున్న చర్యలు ప్రజలలో నమ్మకాన్ని పెంచగలుగుతున్నాయన్నారు బ్యాంకు అంది స్తున్న సేవలలో ప్రత్యేకతలు ఆమె తెలియజేస్తూ

రోజువారీ నిల్వలపై త్రైమాసిక లెక్కింపు ప్రాతిప దికన సేవింగ్స్ బ్యాంకు ఖాతాలపై 4 శాతం వడ్డీ రేటు అందిస్తున్న బ్యాంకు గా నిలిచిందన్నారు. ఈ సమావేశంలోపాలకవర్గ సభ్యులు జె.వి సత్యనారాయణమూర్తి, అప్పారి జోసఫ్ స్టాలిన్, సూర్య నేని నాగభూషణ్ చౌదరి, పొట్లూరు వెంకట్రావు, ఉప్పలపాటి పార్వతీదేవి, పీవీ నరసింహ మూర్తి,ఈమని అవని, ప్రొఫెసర్ నన్నపనేని అంజయ్య, డాక్టర్ రామ్మూర్తి వైద్య నాథన్, దొండపూడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ముస్లింలకు సముచిత స్థానం

## వారి సమస్యలు, సంక్షేమంపై కూటమి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**వాసుపల్లికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ముజీబ్ ఖాన్**

**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జూన్ 7 :**వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ముస్లింలకు సమచి త స్థానం కల్పించామని దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. వాసుపల్లి గణేష్ కుమార్ కి వైఎస్ఆర్సిపి దక్షిణ నియోజక వర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు, 39 వ వార్డు అధ్యక్షుడు ముజీబ్ ఖాన్ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలంటే ఎంతో అప్యాయ త కనబరిచే వాసుపల్లి గణేష్ కుమార్ కి ఆసీల మెట్ట కార్యాలయంలో శనివారం మర్యాదపూ ర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపి బహుమతి అందించారు. ముస్లింల సంప్రదా యం ప్రకారం వాసుపల్లికి టోపీ, భుజానా వస్త్రం కప్పి ఈద్ ముబారక్ తెలియజేశారు. ఈ సంద ర్భంగా వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్ఆర్సి పి ప్రభుత్వంలో ముస్లింలకు సమచిత స్థానం కల్పించామన్నారు. వారికి ఎప్పుడు వైయస్సా ర్సీపి అండగా ఉంటుందని వెల్లడించారు. కూట మి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లు మేరకు ముస్లిం సోదరుల సమస్యలు, సంక్షే మం, అమలు చేయడంలో విఫలం అయింది అన్నారు.



తక్షణమే వారికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని వాసుపల్లి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్, 29వ వార్డు అధ్యక్షుడు పీతల వాసు, దక్షిణ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకుల శ్యామ్, గనగల రామరాజు, వాసు తదితరులున్నారు.

# బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

- ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, ఎం.ఎస్.ఎం.ఈ చైర్మన్ శివ శంకర్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 7** :వివిధ రకముల అనారోగ్య సమస్యలతో బాధ పడిన పేద కుటుంబములకు చెందినవారు చికిత్స అనంతరము ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా,ముఖ్య మంత్రి సదరు కుటుంబాల వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తము చెక్కుల ద్వారా ఆర్థిక సహాయము అందజేసినారు మరియు 37వార్డుకు చెందిన సూరడా దానియమ్మ కూతురు ఆత్మహత్య చేసుకున్న కారణంగా సూరడా దానియమ్మను ఆర్థికంగా ఆదుకోవడానికి జనసేన సెంట్రల్ ఆఫీస్ నుండి చెక్కును అందచేశారు, సదరు చెక్కులను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ఎం.ఎస్.ఎం.ఈ చైర్మన్ శివ శంకర్ చేతులమీదుగా శనివారం మధ్యాహ్నం 12:30 గంటలకు విశాఖ నగర జనసేన పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినారు. జనసేన సెంట్రల్ ఆఫీస్ ఆర్థిక సహాయం,37 వ వార్డుకు చెందిన సూరడా దానియమ్మకి రూ, 50,000 లబ్ధిదారుల వివరాలు 34 వార్డుకు చెందిన సూరపతి అప్పలరాజు కి రూ, 50,000/-38 వార్డుకు చెందిన మున్నం చంద్రమౌళికి రూ, 94,345/-

ఈ కార్యక్రమం లో బాధితులతో పాటు ఆ యా వార్డులకు చెందిన కూటమి వార్డ్ కార్పొరేటర్, వార్డ్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొ న్నారు.

## పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

- ముంచంగిపుట్టు, కిలగాడ ఆరోగ్య కేంద్రాల్లో 187 మందికి కంటి వైద్య పరీక్ష,
- 67 మందికి శస్త్ర చికిత్సల నిమిత్తం ఆసుపత్రికి తరలింపు.
- వైద్యాదికారులు రమేష్, నాయక్, గీతాంజలి, ధరణి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 07.**జిల్లా అంధత్వ నివారణ సంస్థతో పాటు శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి సంయుక్తంగా మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రం, కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శనివారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 187 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారులు రమేష్, నాయక్, గీతాంజలి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విజయనగరం జిల్లా శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి అల్లూరి జిల్లాఅందత్వ నివారణ సంస్థ ఆధ్వరంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 187 మందికి కంటి సమస్యతో బాధపడుతున్న వారిని కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 67 మందికి కంటి సమస్యతో బాధపడుతున్నారని గుర్తించి శస్త్ర చికిత్సల నిమిత్తం విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించామన్నారు. ఉచిత కంటి శస్త్ర చికిత్సకు పుణ్యగిరి కంటి ఆసుపత్రి ప్రత్యేక వాహనంలో వారికి తరలించమని, శస్త్ర చికిత్సకు తీసుకెళ్లిన వారిని ఉచిత భోజనం, వసతి, రవాణా సదుపాయం కల్పిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి కంటి వైద్య నిపుణులు, ఆప్తమిక్ అసిస్టెంట్ కిషోర్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి, సుబ్రహ్మణ్యం, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి, విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన బక్రీద్ పండగ





**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం జూన్ 7** :జిల్లాలో బక్రీద్ వండగ హిందూ-ముస్లిం సోదరు ల మధ్య సోదర భావం పెల్లుబికి, పండగలో ఎటువంటి మత విద్వేషాలు, ఘర్షలు, అల్లర్లు జరగకుండా రంజాన్ ప్రశాంతయుతంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 7న తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - జిల్లాలో బక్రీద్ పర్వదినాన జిల్లాలో ఎటువంటి మత ఘర్షణలు తలెత్తకుండా జిల్లా పోలీసుశాఖ చేపట్టిన ముం దస్తు భద్రత చర్యలు సత్ఫలితాలిచ్చాయ ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.బక్రీద్ పండగను దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని మసీదుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పా టు చేసినట్లు, భద్రత ఏర్పాట్లును సంబంధిత పోలీసు అధికారులు సిసి కెమెరాలు, డ్రోన్స్ తో పర్యవేక్షించారు. మసీదుల వద్ద ప్రార్ధనలకు విచ్చేసిన ముస్లిం సోదరులకు హింద సోదరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ, మత సామర స్యానికి ప్రతీకగా నిలిచారన్నారు. కొన్ని మసీదు ల వద్ద హిందువులు, ముస్లింలు సోదరభావంతో ఒకరినొకరు అలింగనం చేసుకొని, శుభాకాంక్షలు తెలుపుకొన్నారన్నారు. పట్టణంలో ముఖ్యమైన మసీదుల వద్ద డ్రోన్స్ నిఘా ఏర్పాటు చేసి, ప్రార్ధ నలకు వచ్చే ముస్లిం సోదరుల వాహనాల వలన ఎటువంటి ట్రాఫిక్కు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు భద్రత చర్యలు చేపట్టార ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.భారత దేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనమని, బక్రీ ద్ పండగ రోజున హిందూ-ముస్లిం సోదరులు ఒకరి సంస్కృతిని ఒకరు గౌరవించుకొంటూ, శుభాకాంక్షలు తెలుపుకొంటూ మతసామరస్యా నికి, విశ్వాసానికి ప్రతీకగా నిలిచారని వకుల్ జిందల్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా వివిధ మసీ దుల వద్ద సంబంధిత పోలీసు అధికారులు, సిఐలు భద్రత విధులు నిర్వహించగా, విజయ నగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యా రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు బందోబస్తు, భద్రత ఏర్పాట్లును పర్యవేక్షించారు.

## చింతపల్లి క్యూబా మసీదులో బక్రీద్ వేడుకలు



త్యాగానికి ప్రతీక బక్రీద్.

**చింతపల్లిపెన్ పవర్ జూన్ 7:**-చింతపల్లి మండల కేంద్రంలో మజీద్ ఏ క్యూబా లో బక్రీద్ ఈద్-ఉల్- హజ బక్రీద్ పర్వదిన పురస్కరించుకుని ముస్లిం లు మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించినారు

మజీద్ ఇమామ్ మహమ్మద్ షహీద్ మసీదు ప్రెసిడెంట్ షేక్ మీరా వైస్ ప్రెసిడెంట్ ఉస్మాన్ భాయ్,శనివారం స్థానిక మజీద్ ఈ క్యూబా లో మత గురువు (ఇమామ్) షహీద్ ముస్లింల చేత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ

త్యాగానికి ప్రతీకగా ముస్లింలు జరుపుకునే పర్వదినం "బక్రీద్" దీనినే ఈద్-ఉల్ - ఆదా అని కూడా సంబోధిస్తారు. ప్రవక్త ఇబ్రహీం కు లేకలేక మగ బిడ్డ జన్మిస్తాడు. అల్లా పట్ల ఎంతో భక్తి గల ప్రవక్త ఇబ్రహీంకు ఆ బిడ్డ అంటే అమితమైన ప్రేమ. ఈ క్రమంలో ఇబ్రహీం అల్లా నుంచి తనకు అత్యంత ఇష్టమైన బిడ్డను తన మార్గంలో ఖుర్బానీ ఇవ్వాలని కల రావడంతో ఆ విషయాన్ని కుమారుడైన ఇస్మాయిల్ కు చెప్పగా కుమారుడు అందుకు సుముఖత వ్యక్త పరచిన సందర్భంగా ఇబ్రహీం అల్లాహ్ పట్ల భక్తితో తన కొడుకును బలి ఇవ్వడానికి మహమ్మద్ ప్రవక్త ఇబ్రహీం సంసిద్ధుడై. తన ప్రియమైన కుమారుడు ఇస్మాయిల్ ను అల్లాహ్ మార్గంలో బలి ఇచ్చేందుకు సిద్ధపడటంతో ఇబ్రహీం, ఇస్మాయిల్ ల యొక్క భక్తిని మెచ్చిన అల్లా బలిపీఠం పై నుంచి ఇస్మాయిల్ ను తప్పించి ఆ స్తానంలో మేకను బలి ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని ముస్లిమ్ లు నిర్వహించుకునే పర్వదినం బక్రీద్. దీనినే ఈద్-ఉల్ - అదా అని అంటారు. త్యాగ నిరతికి గుర్తుగా ముస్లింలు ప్రతీ ఏటా జిల్ హాజ్ నెల మొదటి పడవ రోజుముస్లింలుఈపండుగనుజరుపుకుంటారు. సందర్భంగా బక్రీద్ పండుగ విశిష్టత ను వివరించారు. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకుని మత సామరస్యాన్ని చాటుకున్నారు. అదే క్రమంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు ముస్లింలు ఖుర్బానీ ఇచ్చి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులతో పాటు చింతపల్లి పరిసర గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలే లక్ష్యంగా జనసేన కోర్ కమిటీ ఏర్పాటు

- పార్టీ బలోపేతానికి
- ఉల్లి సీతారాం పిలుపు



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 7:**- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటడమే లక్ష్యంగా జనసేన పార్టీ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలో శనివారం ఒక కోర్ కమిటీని ఏర్పాటు చేశారు. రాబోయే ఎన్నికల్లో పూర్తిస్థాయి విజయం సాధించడమే ఈ కమిటీ ప్రధాన ధ్యేయమని ఉల్లి సీతారాం ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉల్లి సీతారాం మాట్లాడుతూ, జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవశ్యకతను నొక్కి చెప్పారు. "పార్టీ కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేసి, జనసేన సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ప్రజల కోసం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రతి ఒక్కరికీ వివరించాలి. ముఖ్యంగా, ప్రతి పంచాయతీ, ప్రతి గ్రామానికీ ఈ సందేశాన్ని తీసుకెళ్లాలి" అని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి జనసేన కట్టుబడి ఉందని, గిరిజన ప్రజలకు అండగా నిలవాలని, వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని కమిటీ సభ్యులకు ఉల్లి సీతారాం సూచించారు. గిరిజన హక్కుల పరిరక్షణ, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు జనసేన ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు. స్థానిక ఎన్నికల్లో గెలుపు పార్టీకి ప్రజలకు మరింత చేరువ కావడానికి, భవిష్యత్తులో బలమైన శక్తిగా ఎదగడానికి కీలకమని ఉల్లి సీతారాం అభిప్రాయపడ్డారు. ఈ కోర్ కమిటీ ఎన్నికల వ్యూహాలను రచించడంలో, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావడంలో, పార్టీ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో జనసేన జెండాను ఎగరేసి, ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని ఉల్లి సీతారాం ధీమా వ్యక్తం చేశారు.

## వాసుపల్లితో మర్యాదపూర్వక భేటీ

మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి అనురాధ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 7** :మాజీ ఎమ్మెల్యే, దక్షణ నియోజకవర్గ సమన్వ యకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ని మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రీసు అనురాధ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి సత్కరించగా, తిరిగి వాసుపల్లి గణేష్ కుమార్ నే ఆమెను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృతజ్ఞతలు తెలియజేస్తూ, వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి వాసుపల్లి గణేష్ కుమార్ రుణపడి ఉంటానని తెలిపారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి వైఎస్ఆర్సిపీ లో గుర్తింపు ఉంటుందన్నారు. మన పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో మంచి గుర్తింపు తో పాటు సముచిత స్థానం లభిస్తుందని వాసుపల్లి తెలిపారు.

## చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన

మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 7** :మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం (86)శని వారం మధ్యాహ్నం కన్నుమూశారు. గత కొన్నా ళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనకు పరిస్థితి విషమించడంతో కేర్ ఆసుప త్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న రాజకీయ నాయకులు, సన్నిహితులు, అభిమానులు సంతాపం ప్రకటిస్తున్నారు. పల్లా సింహాచలం 1994లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం-2 శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. పల్లా సింహాచలం కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లో కి వచ్చి పార్టీలో వివిధ హెరీదాల్లో పని చేసి 1983లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనససభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థి వాసుదేవరావు ఈశ్వరపుపై ఓట్ల తేడాతో ఓడిపోయాడు. ఆయ న ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో 1989లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనససభ ఎన్నికలలో పెందుర్తి శాసనసభనియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రె స్ అభ్యర్థి గుడివాడ గురునాథరావు చేతిలో 19,903 ఓట్ల తేడాతో ఓడిపోయారు.పల్లా సిం హాచలం 1994లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనస సభ ఎన్నికలలో విశాఖపట్నం- 2 శాసనసభ నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి మరి యదాస్ యంద్రపుపై 21773 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నిక య్యారు. ఆయన 1999లో ఎన్నికలలో పోటీ చేయలేదు, ఆయన తిరిగి 2004లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనససభ ఎన్నికలలో విశాఖప ట్నం-2 శాసనసభనియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రె స్ అభ్యర్థి సారిపల్లి రంగరాజు చేతిలో 51010 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆయన కుమారు డు పల్లా శ్రీనివాసరావు రెండుసార్లు గాజువాక నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ టీడీపీ ఏపీ అధ్యక్షుడిగా పని చేస్తున్నారు.

## కింగ్ జార్జ్ హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు కల్పించడమే నా యొక్క ధ్యేయం,

- ప్రజల సౌకర్యార్థం నూతన ఫార్మసి కౌంటర్ ప్రారంభం
- దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు సి.హెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్
- విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రాత బాగ్చి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 7** :కింగ్ జార్జ్ హాస్పిటల్ సందు ప్రజల సౌకర్యార్థం 23 లక్షల రూపాయలు ఖర్చు చేసి నూతనం గా నిర్మించిన ఫార్మసి కౌంటర్, టెస్లా సెంటర్ వద్ద రోగుల కొరకు నిరీక్షణ షెడ్లు ను మరియు మార్చురీ ఆవరణలో నిర్మించిన పోలీస్ అవుట్ పోస్ట్ కార్యాలయం ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు సి.హెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రాత బాగ్చి ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమం లో శాసనసభ్యులు సి.హెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రోగుల కొరకు నిర్మించిన ఈ షెడ్లు రోగులకు ఎంతో ఉపయోగ కరమని, దీని వలన గతం లో ఎండ మరియు వర్షం వచ్చినపుడు పేషెంట్ లు ఎన్నో ఇబ్బందు లకు గురి అయ్యేవారని, ఇప్పుడు ఆ ఇబ్బంది తొలగిపోయిందని కింగ్ జార్జ్ హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు కల్పించడమే నా యొక్క ధ్యేయం, అని శాసనసభ్యులు సి.హెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ తెలిపారు.కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. పి. శివానంద ఈ యొక్క నిర్ణయం తీసుకోవడం చాలా అభినందనీయ మనివారు తెలిపారు.విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రాత బాగ్చి మాట్లాడు తూ పోలీస్ అవుట్ పోస్ట్ భవనం లేక పోవడం వలన గతం లో ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది చాలా ఇబ్బంది పడేవారని తెలిపారు. ఈ యొక్క పోలీస్ అవుట్ పోస్ట్ భవనంను నిర్మించినం దుకు కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.పి.శివా నంద కి మరియు శాసనసభ్యులు సి.హెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ ధన్యవాదములు తెలిపారు. కేజీహెచ్ పరిసరాల్లో 5 కిలోమీటర్ల పరిధిలో 24/7 డ్రోన్ల నిఘా ఉంటుందని, తద్వా రా కేజీహెచ్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి సురక్షిత మైన వాతావరణాన్ని కల్పిస్తామని తెలిపారు.

ఈ కార్య క్రమం లో ఆంధ్ర మెడికల్ ప్రిన్సిపల్ డా. కె.వి.ఎస్.ఎం. సంధ్య దేవి, డిప్యూటీ కమిష నర్ ఆఫ్ పోలీస్ మేరీ ప్రశాంతి, డిప్యూటీ సూపరింటెండెంట్స్ డా. ఐ.వాణి, డా.డి.రాధకృ ష్ణన్, డా.జి.వాసవి లత, డిప్యూటీ సి. ఎస్. ఆర్. ఎం. ఓ. డా.జి. మెహర్ కుమార్, ఇతర వైద్యు లు అడ్మినిస్ట్రేటర్ బి. వి. రమణ, నర్సింగ్ సూపరింటెండెంట్స్ గ్రేడ్-1 పద్మావతి, గ్రేడ్-2 కల్పన మౌళి, ఇతర నర్సింగ్ సిబ్బంది, ఫార్మసి, రేడియాలజీ సిబ్బంది, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది, వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. డి. బాబు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు లక్ష




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లోని డ్వాక్రా మహిళల పిల్లల చదువు కోసం ప్రభుత్వం 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం' పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. స్త్రీనిధి బ్యాంకు ద్వారా 4% వడ్డీకే రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం అందిస్తారు. కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులందరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు. దీని ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించవచ్చు.ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. డ్వాక్రా మహిళల పిల్లల చదువు కోసం ప్రభుత్వం కొత్త పథకం ప్రవేశపెట్టింది. సెర్ప్ ఆధ్వర్యంలోని స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తారు. ఈ పథకానికి ఎన్టీఆర్ విద్యా సంకల్పంగా పేరు పెట్టాలని అధికారులు ప్రతిపాదించారు. ఇది కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులందరికీ వర్తిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు. స్త్రీనిధి నుంచి తీసుకున్న రుణాన్ని పిల్లల చదువు కోసమే ఉపయోగించాలి. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం కొనుగోలు చేయొచ్చు. సాంకేతిక విద్యకు కూడా ఈ డబ్బును ఉపయోగించవచ్చు. ఊరి నుంచి దూరంగా ఉన్న పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైకిల్ కొనుక్కోవడానికి కూడా అనుమతి ఉంది. డబ్బును దేనికోసం ఖర్చు చేశారో రసీదులు స్త్రీనిధి అధికారులకు ఇవ్వాలి.ఏపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు 4% వడ్డీకే రుణాలు ఇవ్వనుంది. స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం తీసుకోవచ్చు. పిల్లల చదువుకు భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. దీని ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించవచ్చు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం స్త్రీనిధి డ్వాక్రా సభ్యులకు 11% వడ్డీతో రుణాలు ఇస్తోంది. అయితే, పిల్లల చదువు కోసం వడ్డీ రేటును తగ్గించారు. తల్లిదండ్రులు ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.డ్వాక్రా మహిళలు రుణాన్ని వాయిదాల రూపంలో చెల్లించవచ్చు. తీసుకున్న మొత్తాన్ని బట్టి కనీసం 24 నెలల నుంచి గరిష్టంగా 36 నెలల వరకు గడువు ఉంటుంది. ఈ పథకం కోసం ఏడాదికి రూ.200 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రుల చేతిలో డబ్బులు లేక బయట ఎక్కువ వడ్డీలకు తెచ్చి అప్పులపాలవుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం.. వారికి చేయూతగా నిలిచేందుకు కొత్త పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని భావిస్తున్నారుమరోవైపు రాష్ట్రంలో 138 అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు రూ.11.52 కోట్లు విడుదలకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా .. ఒక్కో కేంద్రాన్ని రూ.12 లక్షలతో నిర్మించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలందించేందుకు ఈ చర్యలు చేపట్టింది.

తిరుమల బాబు
రచయిత గురించి

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను రాష్ట్రంలో ఆవిష్కరణ, స్టార్టప్‌లు, నైపుణ్య అభివృద్ధి, , ఉపాధి సృష్టిని ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్నారు. ఈ హబ్‌లు రాష్ట్రంలో సిలికాన్ వ్యాలీ తరహా ఇకోసిస్టమ్‌ను సృష్టించడానికి రూపొందించడానికి ప్లాన్ చేశారు. రాజమండ్రి బొమ్మూరు ప్రాంతంలో ఈ ఇన్నోవేషన్ హబ్ నిర్మాణం జరుగుతోంది. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం వంటి ఇతర నగరాలతో పాటు రాజమండ్రి ఒక కీలక కేంద్రంగా ఎంపికైంది. ఈ హబ్‌ను ఈ నెలలోనే ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్, స్టార్టప్‌ల ప్రోత్సాహం కోసం ఈ హబ్ ఒక కేంద్రంగా పనిచేయనుంది. యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం , ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ హబ్ ప్రధాన లక్ష్యాలు. ఈ ప్రాజెక్టులో లిలి గ్రీన్‌కో ఎనర్జీ , , అవంతి గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు గవర్నింగ్ కమిటీలో భాగస్వాములుగా ఉన్నాయి. స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు. రాజమండ్రిని ఒక స్టార్టప్ కేంద్రంగా మార్చడంలో ఈ హబ్ కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. సెంటర్ నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక బాధ్యత కింద దిగ్గజ పారిశ్రామిక సంస్థలు నిధులు సమకూరుస్తాయి. వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, పోటీతత్వం వంటి వాటిలో ట్రెనింగ్ ఞ ఇస్తారు. పౌర సేవలందించే ప్రభుత్వ కార్యక్రమాలలోనూ ఆర్టీఐహెచ్ భాగస్వామ్యం అవుతుంది. భవిష్యత్తు టెక్నాలజీలైన క్వాంటమ్, ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిల్లో స్టార్టప‌లకు సహకారం అందిస్తుంది. వ్యవసాయం, అనుబంధ రంగాల్లోనూ, ఆక్వా, మెరైన్ రంగాల్లోనూ సేవలు అందిస్తుంది. టెక్స్‌టైల్ ఇన్నోవేషన్, అపెరల్, ప్రత్యామ్నాయ ఫైబర్, ఇంధనం, క్లీన్‌టెక్, పునరుత్పాదక ఇంధన రంగాలు, లైఫ్‌సైన్స్, ఫార్మా అండ్ హెల్త్ రంగాలలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని ప్రభుతవం చెబుతోంది. పట్టణ రవాణా, సముద్ర రవాణా, సామాజిక వ్యాపారం, గ్రామీణ ఔత్సాహిక మహిళా పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు శిక్షణను ఇస్తుంది. ఏపీలో ఐదు సంవత్సరాల్లో 20,000 స్టార్టప్‌లను ఏర్పాటు చేస్తారు. ఇందులో తయారీ, సాంకేతిక వ్యవసాయం, టెక్స్‌టైల్స్, డిజిటల్, క్లీన్ ఎనర్జీ, ఆరోగ్య రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ఒక్కో స్టార్టప‌లోనూ రూ. 10 లక్షల నుంచి కోటి రూపాయల దాకా మొత్తంగా రూ. 1,000 కోట్ల పెట్టుబడులు సమీకరిస్తారు. ఈ స్టార్టప‌ల్లో మహిళలకు, యువత, నైపుణ్యం కలిగినవారికి ప్రాధాన్యం ఇస్తారు. స్టార్టప‌లతో వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాలను కల్పించాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించుకుంది.

### ఆ పది మంది నేతలేనా....

**హైదరాబాద్ పెన్ పవర్:** అధికారంలో లేనప్పుడు గుర్తింపును నేతలు కోరుకుంటారు. ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని భావిస్తారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా యాక్టివ్ గా ఉన్న నేతలకు ఈసారి చంద్రబాబు కేబినెట్ లో ఎక్కువ మందికి అవకాశం దక్కిందంటారు. నిమ్మల రామానాయుడు, సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్ లాంటి వారికి చంద్రబాబు మంత్రివర్గంలో అవకాశం ఇచ్చారు. వీరంతా కేవలం గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యాక్టివ్ గా ఉండి, అనేక కేసులు ఎదుర్కొనడమే కాకుండా తెగించి పోరాటం చేయడమే కాకుండా పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాలనే ఈ అవకాశం ఇచ్చారు.. జర జాగ్రత్త పోరాడిన వారికి... సామాజికవర్గాలను కొంత తూకం పాటించినా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడిన వారికి ఖచ్చితంగా అధికారంలోకి వస్తే ప్రాధాన్యత దక్కుతుంది. అది రాజకీయాలను గమనిస్తున్న వారికి ఎవరికైనా తెలుసు. కానీ వైసీపీలో మాత్రం నేతలు అలా యాక్టివ్ గా ఉండేందుకు ఎవరూ ప్రయత్నించడం లేదు. అధికారంలోకి వచ్చినా తమకు మంత్రి పదవి అవసరం లేదన్న భావనలో ఉన్నట్లుంది. కొందరు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. ఆర్కే రోజా, అంబటి రాంబాబు, పేర్ని నాని, కారుమూరి నాగేశ్వరరావు, గుడివాడ అమర్ నాథ్, భూమన కరుణాకర్ రెడ్డి లాంటి వాళ్లు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. మిగిలిన వారు పెద్దగా కనిపించడం లేదు. అంతే కాదు పార్టీ పిలుపు నిచ్చిన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మినహా వారి భాగస్వామ్యం అంతగా లేదు. నేతల పెర్ ఫార్మెన్స్ చూసి... ఇప్పుడ వైసీపీ అధినేత జగన్ ఈ విషయంలో ఒకింత సీరియస్ గానే ఉన్నారని తెలిసింది. అన్ని నియోజకవర్గాల నుంచి నేతల పెర్ ఫార్మెన్స్ పై నివేదికలను తెప్పించుకుంటున్నట్లు సమాచారం. ఇటీవల అంటే జూన్ 4వ తేదీన వైఎస్ జగన్ ఏపీ వ్యాప్తంగా వెన్నుపోటు దినంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కానీ అందులో కొందరు నేతలు అలా వచ్చి ఇలా వెళ్లారని తెలిసింది. కేవలం పది మంది వరకూ నేతలు మాత్రమే బాగా కష్టపడి కార్యకర్తలను సమీకరించడంలో కానీ, జనంలోకి తమ కార్యక్రమాన్ని తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారని వైఎస్ జగన్ కు నివేదికలు అందినట్లు తెలిసింది. మిగిలిన వారు కొందరు అసలు కార్యక్రమంలో పాల్గొనకుండా తమ ముఖ్య అనుచరులచేత మమ అనిపించి ఫొటోలు కేంద్ర కార్యాలయానికి పంపినట్లు పసిగట్టారు.. దీంతో మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే ఈసారి కష్టపడిన నేతలకు మాత్రమే కేబినెట్ లో స్థానం కల్పించే అవకాశముందన్న ప్రచారం ఊపందుకుంది. అయినా నేతలు మాత్రం కేసులకు భయపడి బయటకు రావడం లేదు. 175 నియోజకవర్గాల్లో కేవలం ఇరవై నుంచి పాతిక నియోజకవర్గాల్లోనే నేతలు యాక్టివ్ గా ఉన్నట్లు వైసీపీ అధినేతజగన్ కు అందిన నివేదికలలో తేలిందని తెలిసింది.

# అనకాపల్లిలో నేతల ఎత్తులు

**హైదరాబాద్ పెన్ పవర్:**
అనకాపల్లిలోనే అసలు కథంతా నడుస్తుంది. ఇక్కడ కూటమి పార్టీలకు చెందిన ముగ్గురు నేతల మధ్య పెద్దగా సఖ్యత లేనట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల సమయంలో టీడీపీ, జనసేన, బీజేపీ కలసి ఆంధ్రప్రదేశ్ లో పోటీ చేశాయి. అయితే అనకాపల్లి విషయానికి వచ్చే సరికి శాసనభకు జనసేన నుంచి సీనియర్ నేత కొణతాల రామకృష్ణ పోటీ చేశారు. ఇక అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా బీజేపీకి చెందిన సీఎం రమేష్ ఉన్నారు. ఇక టీడీపీ నుంచి కూడా దాడి వీరభద్రరావు వంటి నేత ఉన్నారు. ముగ్గురి నేతల మధ్య మాత్రం సమన్వయం లేనట్లు కనిపిస్తుందంటున్నారు. పార్టీ క్యాడర్ విషయంలోనూ ఒకింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నాన్న ఫిర్యాదులు మూడు పార్టీల కేంద్ర కార్యాలయాలకు అందుతున్నట్లు తెలిసింది. విస్తుపోతున్న లీడర్లు ఎంపీగా ఉన్నప్పటికీ... అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా సీఎం రమేష్ కడప నుంచి వచ్చి ఇక్కడ పోటీ చేసి కూటమికి వీచిన హవాతో గెలుపొందారు. ఆయన అనకాపల్లిలోనే పూర్తి స్థాయి రాజకీయాలు కేంద్రీకరించరు. ఆయన అనుచరులు అక్కడ పెత్తనం చేస్తున్నారని చెబుతున్నారు. సీఎం రమేష్ అప్పుడప్పుడు అనకాపల్లికి వస్తున్నప్పుడు మాత్రం అందరినీ కలుస్తూ ఆయన కూటమి పార్టీల నేతల మధ్య విభేదాలు లేకుండానే చేస్తున్నారు. కానీ ఆయన అనుచరులమని చెప్పుకునే కొందరు మాత్రం సీఎం రమేష్ పేరు చెప్పుకుని కొన్ని పనులు తీసుకోవడంతో పాటు సిఫార్సులు చేయడంలో ముందుండటంతో పాటు పదవుల విషయంలోనూ వారికే ప్రాధాన్యత దక్కుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఇక సీనియర్ నేత కొణతాల రామకృష్ణ అనకాపల్లి నుంచి జనసేన ఎమ్మెల్యేగా గెలిచారు. గత ఎన్నికలకు ముందు ఆయన వైసీపీలో చేరి టిక్కెట్ తెచ్చుకోగలిగారు. తర్వాత ఆయనకు కేబినెట్ లో చోటు దక్కలేదు. కొణతాల రామకృష్ణ అనకాపల్లి ఎమ్మెల్యే అయినప్పటికీ ఉత్తరాంధ్ర సమస్యలపై గతంలో ఎక్కువ ఫోకస్ పెట్టేవారు. ఉత్తరాంధ్రకు సాగు, నీరు అందించే ప్రాజెక్టును తీసుకు రావాలని కొంతకాలం ఉద్యమాన్ని కూడా నిర్వహించిన కొణతాల ఆయన ఎక్కువగా ఆ ప్రాంత సమస్యలపైనే ఫోకస్ పెట్టారట. అయితే కొణతాల రామకృష్ణ ఎక్కువగా విశాఖపట్నంలో ఉండటంతో అనకాపల్లిలో ఆయన ప్రధాన అనుచరులు హవా కొనసాగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అనేక పార్టీలు మారిన సీనియర్ నేత దాడి వీరభద్రరావు

సయితం తనకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఎలాంటి పదవులు రాకపోవడంపై అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. అందుకు సీఎం రమేష్, కొణతాల రామకృష్ణ కారణమని ఆయన నమ్ముతున్నారు. సీఎం రమేష్ తో కాకపోయినా కొణతాల తో దాడి వీరభద్రరావు విభేదాలు ఈనాటివి కావు. దాడి వీరభద్రరావు బహిరంగంగానే కొణతాలపై విమర్శలు చేస్తుండటం, పార్టీ పదవులను కూడా టీడీపీ వారికి దక్కకుండా చేస్తున్నారని, చివరకు తమ కుటుంబాన్ని పక్కన పెట్టిన విషయంలోనూ కొణతాల ఉన్నారని దాడి వీరభద్రరావు అనుమానిస్తున్నారు. అందుకే మూడు పార్టీల నేతల మధ్య విభేదాలు అనకాపల్లిలో మూడు ముక్కలాటగాతయారైందంటున్నారు.

# శత్రువులు ఎక్కడో ఉండరు...

### టీడీపీ నేతలకు పక్కలో బల్లెంగా నేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుంది. ఈ ఏడాదిలోనే తెలుగుదేశం పార్టీకి చెందిన అనేక మంది కార్యకర్తలు, నేతలు హత్యకు గురయ్యారు. అయితే అనేకచోట్ల టీడీపీ నేతల మధ్య ఆధిపత్య పోరు ఈ హత్యలకు కారణమని గుర్తించారు. ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరి హత్య కేసును పరిశీలించినా, తర్వాత జరిగిన పల్నాడు జంట హత్య కేసులను చూసినా.. తర్వాత తాజాగా అనంతపురంలో టీడీపీ నేత సుధాకర్ నాయుడు హత్యకు కుట్ర కోణం పరిశీలించినా వీటి వెనక ఒకే పార్టీకి చెందిన నేతలుండటం విశేషం. ఆధిపత్య పోరు, అనేక విషయాల్లో భాగస్వామ్యం మధ్య తలెత్తిన విభేదాలు వంటివి ఈ ఘటనలకు కారణాలుగా చెబుతున్నారువీరయ్య చౌదరి హత్యను పరిశీలిస్తే మద్యం, ఇసుకతో పాటు అనేక కాంట్రాక్టు పనులకు తమకు అడ్డుతగులుతున్నారని సొంత సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేతలే హత్యచేయించారు. పల్నాడు జంట హత్యలు చేసింది కూడా టీడీపీ నేతలే. అయితే దీని వెనక వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు అతని సోదరుడు ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ జంట హత్యలకు పాల్పడింది మాత్రం టీడీపీకి చెందిన వారే కావడం విశేషం. ఇక తాజాగా అనంతపురంలో సుధాకర్ నాయుడును హత్య చేయడానికి భారీ స్కెచ్ వేశారు. దీని వెనక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచరులు ఉన్నారన్న ఆరోపణలు బలంగా వినిపించడంతో అధినాయకత్వం కూడా సీరియస్ అయింది.గత ఎన్నికల్లో ప్రభాకర్ చౌదరిని కాదని దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు అధినాయకత్వం టిక్కెట్ ఇచ్చింది. కూటమికి గత ఎన్నికలలో ఫుల్లు హవా రావడంతో దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఎన్నికయ్యారు. మొన్నటి ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ గెలుపు కోసం సుధాకర్ నాయుడు తీవ్రంగా శ్రమించారు. సుధాకర్ నాయుడుకు కూడా దగ్గుబాటి ప్రసాద్ ఎన్నికల సమయంలో ప్రాధాన్యత ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. ఇద్దరూ టీడీపీ నేతలే కావడంతో పెద్దలకు ఈ సమాచారాన్ని పోలీసులు అందించారు. సుధాకర్ నాయుడును ఎస్పీ జగదీశ్ పిలిచి విచారించారు.సుధాకర్ నాయుడును హత్య చేసేందుకు ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ అనుచరులు ప్లాన్ చేశారని పోలీసులు రహస్యంగా విచారణ జరిపి నివేదిక పంపారు. దీంతో ఇద్దరు టీడీపీ నేతలు కావడంతో పాటు ఇద్దరి నేతల అవసరం పార్టీకి ఉండటంతో టీడీపీ నాయకత్వం అమరావతికి రావాలని పిలిచినట్లు తెలిసింది. ఇద్దరిలో ఎవరిది తప్పు అన్నది తేల్చి క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాణాలు తీసుకునేంత స్థాయిలో విభేదాలు ఎందుకు వస్తున్నాయన్న దానిపై ప్రస్తుతం టీడీపీ నాయకత్వం దృష్టి పెట్టింది. ఇసుక, మద్యం వ్యాపారాలతో పాటు మరికొన్ని కాంట్రాక్టు పనుల విషయంలోనే వివాదాలు పెరిగి అవి కక్ష పెంచుకునేందుకు దారి తీస్తున్నాయని భావించిన అధినాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి పరిస్థితులు ఉన్న చోట్ల ముందు జాగ్రత్తలు తీసుకుని నేతల మధ్య విభేదాలను తొలగించే బాధ్యతను ఇన్ చార్జి మంత్రులకు అప్పగించే అవకాశముంది.

# ఢిల్లీని దాటేసిన బైర్నిహట్

**హైదరాబాద్ పెన్ పవర్:**
ప్రపంచంలోనే అత్యంత కలుషిత నగరంగా అందరూ భావించే ఢిల్లీ కాలుష్య నగరాల జాబితాలో రెండో స్థానంలో నిలిచింది. కజకిస్థాన్ లోని కరగండా మూడో స్థానంలో, ముల్లాన్ పూర్ (పంజాబ్) నాలుగో స్థానంలో, లాహోర్(పాకిస్థాన్) ఐదో స్థానంలో నిలిచాయి.స్విస్ గ్రూప్ ఐక్యూఎయిర్ 2024 వార్షిక కాలుష్య నివేదిక ప్రకారం.. మేఘాలయలోని బైర్నిహాట్ ప్రపంచంలోనే అత్యంత కాలుష్య పట్టణంగా నిలిచింది. అయితే, భారతదేశ రాజధానిఢిల్లీ ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి కూడా బైర్నిహాట్ ను వరుసగా రెండవ సంవత్సరం భారతదేశంలో అత్యంత కలుషితమైన పట్టణ ప్రాంతంగా ప్రకటించింది, ఎయిర్ క్వాలిటీఇండెక్స్ (ఎక్యూఐ) 302 తో, దీనిని "చాలా పేలవమైన" కేటగిరీలో ఉంచింది.ఢిల్లీ తరచుగా అత్యంత కలుషితమైన నగరంగా భావించబడుతున్నప్పటికీ, ఇది రెండవ స్థానంలో ఉంది, తరువాత కజకిస్తాన్ లోని కరగండమూడవ స్థానంలో ఉంది. భారతదేశంలోని పంజాబ్ లోని ముల్లాన్ పూర్ నాల్గవ స్థానంలో, పాకిస్తాన్ లోని లాహోర్ ఐదవ స్థానంలో ఉన్నాయి. పాకిస్థాన్ లోని డేరా ఇస్మాయిల్ ఖాన్ ఆరో స్థానంలో, చాద్ లోని నజామెనాఏడో స్థానంలో, భారత్ లోని ఉత్తరప్రదేశ్ లో ఉన్న లోని పట్టణం ఎనిమిదో స్థానంలో ఉన్నాయి. న్యూఢిల్లీ తొమ్మిదో స్థానంలో, హర్యానాలోని ఫరీదాబాద్ 10వ స్థానంలో నిలిచాయి.2024లో ప్రపంచంలోనే అత్యంత కాలుష్యనగరాల జాబితాలో పాకిస్థాన్ లోని ముల్తాన్ 11వ స్థానంలో, పెషావర్ 12వ స్థానంలో, ఫైసలాబాద్ 13వ స్థానంలో నిలిచాయి. పాకిస్థాన్ లోని



సియాల్ కోట్ 14వ స్థానంలో ఉంది. హర్యానాలోని గురుగ్రామ్, రాజస్థాన్లోని శ్రీగంగానగర్ వరుసగా 15, 16 స్థానాల్లో నిలిచాయి. చైనాలోని హొటాన్ 17వ స్థానంలో నిలవగా, గ్రేటర్ నోయిడా (ఉత్తరప్రదేశ్), భివాడి (రాజస్థాన్) 18, 19 స్థానాల్లో నిలిచాయి. ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్ నగర్ 20వ స్థానంలో నిలిచింది.రాజస్థాన్ లోని హనుమాన్ గఢ్ 21వ స్థానంలో, ఉత్తరప్రదేశ్ లోని నోయిడా 22వ స్థానంలో నిలిచాయి. పాకిస్థాన్ లోని పిండి భటియన్ 23వ స్థానంలో, బల్లాబ్ గఢ్ (హర్యానా), మండి గోవింద్ గఢ్(పంజాబ్ ) వరుసగా 24, 25 స్థానాల్లో నిలిచాయి. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా 26వ స్థానంలో, హర్యానాలోని బహదూర్ గఢ్ 27వ స్థానంలో నిలిచాయి. బంగ్లాదేశ్ లోని శ్రీపూర్ 28వ స్థానంలో, పాకిస్థాన్ లోని చార్సద్దా 29వ స్థానంలో నిలిచాయి

# రైల్వే జోన్ ఉపాధి అవకాశాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనర ల్ మేనేజర్ గా సందీప్ మథుర్ నియమిం చారని,ఈ దక్షిణ కోస్తా రైల్వే జోన్ రావడం వల్ల మన రాష్ట్ర యువతకు మెరుగైన ఉపా ధి అవ కాశాలు వస్తాయని రాష్ట్ర కో-ఆపరే టివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరే షన్ చైర్మన్ విశాఖ జిల్లా తెలుగుదే శం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి చెప్పారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు కావడం వల్ల స్థానిక అవ సరాలు తగినట్టు గా రైల్ తెప్పించు కోవచ్చు ఇక్కడ ఉన్న వ్యవసా యదారు లకు జోన్ ఏర్పాటు కావడం వల్ల వ్యవసాయ,మత్స్య ఉత్పత్తు లు రవాణా కు అద్భుత అవకాశాలు వస్తా యని తెలిపారు.దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు వల్ల డి అర్ ఎం వ్యవస్థలు ఏర్పడతాయి అని అన్నారు.ఈ సందర్భం గా కేంద్ర ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలిపారు.త్వరలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ వస్తోందని, విశాఖ లో ఐటి కంపెనీ లు వస్తున్నాయని,త్వరలో విశాఖ కు మెట్రో వస్తోందని,విశాఖలో ఒక రీజినల్ రింగ్ వస్తుందని అన్నారు.

## అలా జరిగితే టెస్ట్ క్రికెట్ కోసం కోహ్లీ తిరిగొస్తాడు..

# మైఖేల్ క్లార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు!

- ఇంగ్లండ్‌లో భారత జట్టు ఘోరంగా ఓడితే కోహ్లీ తిరిగి వస్తాడన్న క్లార్క్
- టెస్టులపై కోహ్లీకున్న మక్కువ, జట్టు అవసరాలు రీఎంట్రీకి కారణం కావొచ్చని జోస్యం
- నెల క్రితమే టెస్టులకు వీడ్కోలు పలికిన రన్ మెషీన్
- కొత్త కెప్టెన్, అభిమానులు, సెలక్టర్లు కోరితే కోహ్లీ పునరాగమనం సాధ్యమన్న క్లార్క్



హైదరాబాద్ పెన్ పవర్: భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లోకి తిరిగి రావచ్చంటూ ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ చేసిన వ్యాఖ్యలు క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. త్వరలో ఇంగ్లండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు గనుక 5–0 తేడాతో దారుణంగా ఓటమిపాలైతే, అభిమానుల కోరిక మేరకు కోహ్లీ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే అవకాశం ఉందని క్లార్క్ అభిప్రాయపడ్డాడు. తన పాడ్‌కాస్ట్‌లో క్లార్క్ మాట్లాడుతూ... "ఇంగ్లండ్‌లో జట్టు ఓడిపోయి, కొత్త కెప్టెన్, అభిమానులు, సెలక్టర్లు అభ్యర్థిస్తే కోహ్లీ తిరిగి వస్తాడు. అతను ఇప్పటికీ టెస్ట్ క్రికెట్‌ను ప్రేమిస్తున్నాడు. ఆ ఫార్మాట్‌పై అతనికి ఎంత మక్కువ ఉందో అందరికీ తెలుసు" అని క్లార్క్ పేర్కొన్నాడు.

దాదాపు నెల క్రితం కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. టెస్టుల నుంచి వైదొలుగుతున్న సమయంలో "టెస్ట్ క్రికెట్ నన్ను పరీక్షించింది, నన్ను తీర్చిదిద్దింది, జీవితాంతం గుర్తుంచుకునే పాఠాలను నేర్పింది" అంటూ ఆ ఫార్మాట్‌తో తనకున్న లోతైన బంధాన్ని కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. తన కెరీర్‌లో 123 టెస్టు మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ, 30 సెంచరీలు, 31 అర్ధసెంచరీలతో మొత్తం 9,230 పరుగులు చేశాడు. అయితే, మంచి ఫామ్‌లో ఉండగానే కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇక, ప్రస్తుతం భారత జట్టు కోహ్లీతో పాటు రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్ ఆటగాళ్లు లేకుండానే ఇంగ్లండ్ పర్యటనకు సిద్ధమవుతోంది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు ఇంగ్లీష్ గడ్డపై సవాలును ఎదుర్కోనుంది.

ఇలాంటి పరిస్థితుల్లో జట్టుకు కోహ్లీ సేవలు అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల, ఐపీఎల్ అధ్యక్షుడు అరుణ్ ధూమల్ కూడా కోహ్లీ తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవాలని కోరారు. ముఖ్యంగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలవడంలో కోహ్లీ కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో ఈ అభ్యర్థన వచ్చింది. అయితే, ఐపీఎల్ గెలవడం టెస్ట్ క్రికెట్ కన్నా ఐదు రెట్లు తక్కువ అని కోహ్లీ వ్యాఖ్యానించడం, సంప్రదాయ ఫార్మాట్‌కు అతను ఇచ్చే గౌరవాన్ని స్పష్టం చేస్తుంది. కోహ్లీ నిజంగా ఈ పిలుపులను పరిగణనలోకి తీసుకుంటాడా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేం. అయితే, భారత జట్టు కొత్త శకంలోకి అడుగుపెడుతున్న తరుణంలో జట్టు అవసరాలు, అభిమానుల భావోద్వేగాలు కోహ్లీ పునరాగమనానికి దారితీసే అవకాశాలను పూర్తిగా కొట్టిపారేయలేమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇంగ్లండ్ చేరుకున్న టీమిండియా... జూన్ 20 నుంచి టెస్ట్ సిరీస్

- ఇంగ్లండ్ లో పర్యటించనున్న టీమిండియా
- ఇరు జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్
- విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత ఇదే తొలి సిరీస్
- శుభ్‌మన్ గిల్ సారథ్యంలో బరిలోకి దిగనున్న టీమిండియా
- తొలి టెస్టు తుది జట్టుపై కొనసాగుతున్న చర్చలు
- ఫామ్‌లో ఉన్న కరుణ్ నాయర్‌కు మూడో స్థానంలో అవకాశం



హైదరాబాద్ పెన్ పవర్: ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత క్రికెట్ జట్టు ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టింది. ఈ సిరీస్ జూన్ 20 నుంచి జరగనుండగా, భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత టీమిండియా ఆడనున్న తొలి సిరీస్ ఇదే కావడం విశేషం. దీంతో ఈ పర్యటన భారత టెస్ట్ క్రికెట్‌లో ఒక నూతన అధ్యాయానికి నాంది పలకనుంది.భారత జట్టు ఇంగ్లండ్ చేరుకున్న విషయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శనివారం అధికారికంగా ప్రకటించింది. "టచ్‌డౌన్ యూకే. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం టీమిండియా వచ్చేసింది" అంటూ బీసీసీఐ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. దీంతో ఇంగ్లీష్ పరిస్థితుల్లో భారత యువ జట్టు ప్రదర్శన ఎలా ఉండబోతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సిరీస్‌లో భారత జట్టుకు యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించనుండగా, మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. వీరిద్దరూ ఇప్పటికే ఇంగ్లాండ్ పర్యటనకు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తొలి టెస్టుకు తుది జట్టుపై కొన్ని కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, యశస్వి జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది.ఇంగ్లాండ్ లయన్స్‌పై జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీతో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న కరుణ్ నాయర్‌కు కీలకమైన మూడో స్థానంలో అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది. అదే జరిగితే, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే సూచనలున్నాయి. వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్ లేదా ధ్రువ్ జురెల్‌లలో ఒకరికి చోటు దక్కవచ్చు. మిడిల్ ఆర్డర్, లోయర్ ఆర్డర్‌లలో తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్‌లు ఉండే అవకాశం ఉంది.

ఇక బౌలింగ్ విభాగానికి వస్తే, స్టార్ పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్‌లు తుది జట్టులో ఖాయంగా ఉండనున్నారు. మూడో పేసర్ స్థానం కోసం ప్రసిధ్ కృష్ణ లేదా అర్ష్‌దీప్ సింగ్‌ల మధ్య పోటీ నెలకొంది. అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో పాటు యువ ప్రతిభతో కూడిన భారత జట్టు, ఇంగ్లాండ్ సవాల్‌ను స్వీకరించడానికి సిద్ధంగా కనిపిస్తోంది. కొత్త నాయకత్వం, కొత్త ఆటగాళ్లతో కూడిన టీమిండియా ఈ సిరీస్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి.

# మౌనంగా చూస్తూ ఉండలేం: బెంగళూరు తొక్కిసలాట ఘటనపై బీసీసీఐ సీరియస్



హైదరాబాద్ పెన్ పవర్: ఆర్సీబీ విజయోత్సవ పరేడ్ వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 11మంది మృతికి కారణమైన ఈ ఘటనను బీసీసీఐ తీవ్రంగా పరిగణిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వేడుకల నిర్వహణకు మార్గదర్శకాల జారీకి ఆలోచన చేస్తోంది. ఈమేరకు బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా మీడియాతో మాట్లాడారు "మేం మౌనంగా చూస్తూ ఉండలేం. ఏదో‌ఒకటి చేయాలి. ఇది ఆర్సీబీకి సంబంధించిన ప్రైవేటు వ్యవహారం. కానీ ఈ దేశంలో క్రికెట్ వ్యవహారాలకు మేం బాధ్యత తీసుకోవాల్సిందే. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రయత్నిస్తున్నాం" అని వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై టీమ్ఇండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించిన సంగతి తెలిసిందే. "నేను ఆడేటప్పుడైనా.. ఇప్పుడైనా, భవిష్యత్తులోనైనా సరే.. విజయోత్సవ ర్యాలీలను నేను సమర్థించను. ఇలాంటివి ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేస్తాయి. గెలవడం ముఖ్యం.. వేడుకలు కాదు. అన్నింటికంటే వ్యక్తులు జీవితాలు ముఖ్యం. కాబట్టి మనం ఎలాంటి పరిస్థితులకైనా సిద్ధంగా లేకపోతే.. ఈ రోడ్‌షోలు నిర్వహించకపోవడమే మంచిది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందగా.. 50 మందికి పైగా గాయపడిన ఘటన విషాదం రేపిన విషయం తెలిసిందే. తాజాగా కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) కార్యదర్శి ఎ.శంకర్, కోశాధికారి ఇ.ఎస్. జైరాం తమ పదవులకు రాజీనామా చేశారు. ఆర్సీబీ యాజమాన్యం, కేఎస్‌సీఏ అధ్యక్షుడు రఘురామ్ భట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్‌ను బాధ్యులుగా పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు.ఇప్పటికే బెంగళూరు నగర కమిషనర్ బి.దయానంద్‌ను సస్పెండ్ చేయగా.. సీఎం సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శిని విధుల నుంచి తొలగించారు. మరికొందరు ఉన్నతాధికారులపైనా బదిలీ/సస్పెన్షన్ వేటు పడింది.ఇక, ఈ ఘటనకు సంబంధించిన ఆర్‌సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసలెతో పాటు డీఎన్‌ఏ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు సునీల్ మ్యాథ్యూ, కిరణ్, సుమంత్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

# ఆ రెండిటితో ఫాంలోకి వస్తుందా..?





ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఇస్మార్ట్ శంకర్ తో హిట్ అందుకుని క్రేజ్ తెచ్చుకోగా ఆ తర్వాత తెలుగులో వరుస సినిమాలు చేస్తుందని ఊహించగా సడెన్ గా కోలీవుడ్ షిఫ్ట్ అయ్యి షాక్ ఇచ్చింది. గల్లా అశోక్ తో హీరో సినిమా చేసిన నిధి అగర్వల్ ఆ తర్వాత తెలుగులో సినిమాలు చేయలేదు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో హరి హర వీరమల్లు సినిమా చేసిన ఈ అమ్మడు ఆ సినిమా త్వరలో రిలీజ్ కాబోతుంది. అదే కాదు ప్రభాస్ తో రాజా సాబ్ సినిమాలో కూడా నిధి నటిస్తుంది.తెలుగులో దాదాపు కెరీర్ అయిపోయింది అనుకుంటున్న టైం లో ఒకేసారి రెండు భారీ సినిమాలతో రాబోతుంది నిధి అగర్వాల్. వీరమల్లు సినిమా జూన్ 12న రిలీజ్ అనుకున్నారు కానీ మళ్లీ వాయిదా వేశారు. సినిమా ఐతే మరో నెల రోజుల్లో రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఇక ప్రభాస్ రాజా సాబ్ సినిమాను డిసెంబర్ లో రిలీజ్ ఫిక్స్ చేశారు. మారుతి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న రాజా సాబ్ సినిమా థ్రిల్లర్ జోనర్ లో సంథింగ్ స్పెషల్ గా రాబోతుంది.ఈ రెండు సినిమాలు ఒకేసారి రిలీజ్ అవ్వడంతో నిధి అగర్వాల్ మళ్లీ టాలీవుడ్ లో ట్రెండింగ్ టాపిక్ గా మారింది. వీరమల్లు, రాజా సాబ్ రెండు సినిమాలు కూడా వేరు వేరు కథలతో వస్తున్నాయి. వీరమల్లు సినిమా పీరియాడికల్ కథతో ఒక బందిపోటు దొంగ కథతో వస్తుంటే రాజా సాబ్ మాత్రం థ్రిల్లర్ కథతో వస్తుంది. ఈ రెండు సినిమాలు కూడా హిట్టు పడితే మాత్రం నిధి తిరిగి ఫాం లోకి వస్తుందని చెప్పొచ్చు.నిధి లాంటి అందాల భామకు తెలుగులో అవకాశాలు వస్తున్నా కూడా ఆమె కావాలని కాదంటుందని అంటున్నారు. మొన్నటిదాకా తమిళ్ లో బిజీగా ఉంది కాబట్టి తెలుగు సినిమాలు చేయలేదు కానీ ఇప్పుడు అక్కడ కూడా పెద్దగా ఆఫర్లు లేవు కాబట్టి తెలుగులో నిధి అగర్వాల్ బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. నిధి తెలుగులో బిజీ అయితే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే అని చెప్పొచ్చు. పవన్, ప్రభాస్ లాంటి స్టార్ హీరోల సినిమాల్లో ఒకేసారి ఛాన్స్ అందుకున్న నిధి ఆ సినిమాలు 3, 4 నెలల గ్యాప్ లో రిలీజ్ అవ్వడంతో అమ్మడికి కలిసి వచ్చేలా ఉంది.

## సాక్షి మాలిక్ తన నిజాయితీ యోగా జర్నీని పంచుకున్నారు



## చీరలో దేవియాని శర్మ: సంప్రదాయం & ధోరణి యొక్క పర్ఫెక్ట్ సమ్మేళనం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com